

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 13-06-2026 | సంపుటి - 29 | సంచిక -17 | రూ : 4 | పేజీలు: 8


## అధిక ధరకు
# ప్రైవేటు కరెంటు!



- పంప్డ్ స్టోరేజ్ ప్లాంటు నుంచి 500 మెగావాట్ల కొనుగోలుకు సిద్ధం
- యూనిట్‌కు రూ.6.96 చెల్లించనున్న జెన్‌కో
- డిస్కంలకు అమ్మకంతో ధర రూ.8.48కి చేరిక
- బయటి మార్కెట్‌లో తక్కువకే వస్తున్నా అధికర్లేకు
- ఒకే టెండర్ వచ్చినా ఆమోదానికి ఒత్తిడి?

2లో

## కుదిరితే ఓటు చోరీ..
# లేదంటే సీటు చోరీ

- లేని కేసు అడ్డుపెట్టి మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరింపజేశారు
- గాంధీ భావజాలాన్ని అంతమొందించాలని చూస్తున్నారు
- తుమ్మిడిహెట్టి కోసం కేంద్రం మహారాష్ట్ర నుంచి 1,500 ఎకరాలు ఇప్పించలేదా? కాదా??
- క్యాబినెట్ సమావేశాలకు రానని కిషన్‌రెడ్డి చెబితే సాధ్యం

2లో



- విలేకర్లతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## కాంగ్రెస్ ఓట్లను
# కట్ చేసే భూతమే 'సర్'

- 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్
- బీహార్, బెంగాల్ ఫార్ములాను ఇక్కడా ప్రయోగిస్తున్నరు
- నిన్న ఓట్లు.. నేడు సీట్లు దొంగిలిస్తున్నరు
- పాలేరు బీఎల్‌ఏల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి తీవ్ర విమర్శలు



## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు
# మూడో స్థానమే

- రేవంత్ పాలనలో అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి
- కేసీఆర్ బస్సు యాత్ర చేస్తారు
- మోదీ 12 ఏళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదు
- మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ సరికాదు: కేటీఆర్

2లో

## మోదీ హయాంలో
# అద్భుత శక్తిగా భారత్



- మొబైళ్ల నుంచి మిస్సైళ్ల దాకా దేశీయంగానే తయారీ
- గత 12 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధికి రాచబాటలు
- మేధావుల సదస్సులో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్: ప్రధాని మోదీ పాలనలో మొబైళ్ల నుంచి మిస్సైళ్ల వరకు ఏదైనా దేశీయంగా తయారు చేసే అద్భుత శక్తిగా భారత్ ఎదిగిందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులిచ్చిందని, 2014 ముందుతో పోలిస్తే జాతీయ రహదారులు రెట్టింపు మంజూరు చేశామని, ఐదు వందేభారత్‌లు, ఆరు అమృత్‌భారత్ రైళ్లను రాష్ట్రానికి కేటాయించామని తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో జరిగిన మేధావుల

తరువాయి 2లో

## ల్యాండ్ పూలింగ్ విధానంలో
# భూసేకరణ...

- ప్రత్యేక దృష్టి సారించండి
- మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో భట్టి

హైదరాబాద్: ల్యాండ్ పూలింగ్ విధానంలో భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆదాయ వనరుల పెంపునకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ... "రాష్ట్రానికి

తరువాయి 2లో




## రోజుకు వాహనానికి
# 200 లీటర్ల డీజిల్ మాత్రమే

- పరిమితి విధించిన ప్రభుత్వం
- పెట్రోల్ బంకుల్లో బల్క్ వినియోగదారులపై నిషేధం

ఢిల్లీ : డీజిల్ రిటెయిల్ విక్రయాలపై ప్రభుత్వం పరిమితులు విధించింది. రోజుకు ఒక వాహనానికి గరిష్ఠంగా 200 లీటర్లు మాత్రమే డీజిల్ విక్రయించాలని ఆదేశించింది. పారిశ్రామిక, వాణిజ్య, సంస్థాగత వినియోగదారులు ఇకపై బంకుల నుంచి పెట్రోల్,

తరువాయి 2లో



## ఊపందుకుంటున్న
# జెన్ జెడ్ ఉద్యమాలు



- ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనలు
- పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్ల నేపథ్యంలో ఇండోనేషియాలో విద్యార్థుల నిరసన
- ఇంధనం, ఆహార ధరలు తగ్గించాలని డిమాండ్

2లో

# కుదిరితే ఓటు చోరీ.. లేదంటే సీటు చోరీ

ఢిల్లీ: సాధ్యమైతే ఓటు చోరీ.. కాకపోతే సీటు చోరీ అన్నట్లు భాజపా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో అదే చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్‌పైన ఎలాంటి క్రిమినల్‌కేసు లేకపోయినా ఉన్నట్లు చూపించి ఆమె నామినేషన్‌ను తిరస్కరించడం దారుణమైన అన్యాయమన్నారు. అతి బలవంతులమన్న అహంతో దుర్యోధనుడు, రావణాసురుడు తాము చిరకాలం ఉంటామన్న భ్రమల్లో విర్రవీగారని, కానీ ఎంత మందీమార్బలం ఉన్నా వారి మరణాన్ని ఎవ్వరూ ఆపలేకపోయారని గుర్తుచేశారు. గాంధీ ఆదర్శాలతో నడుచుకొనే మహిళా నేత మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరింపజేయడం ద్వారా భాజపా నాయకులు మహాత్మాగాంధీ భావజాలాన్ని ఓడించారని ధ్వజమెత్తారు. మోదీ ఇప్పుడు ఎన్ని అరాచకాలు చేసినా కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు. శుక్రవారం దిల్లీలోని తన అధికార నివాసంలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పలు అంశాలపై స్పందించారు.

**ఉత్తర కొరియా మాదిరిగా ఎన్నికలు**

ప్రధాని మోదీ.. ఉత్తరకొరియా నియంత కిమ్‌లా వ్యవహరిస్తున్నారు. అక్కడ పేరుకు ఎన్నికలు జరుగుతాయి. కానీ బ్యాలెట్ పేపర్లపై ముందే ఓటేయాల్సిన అభ్యర్థిపేరు, గుర్తు ఉంటాయి. ప్రజలు వాటిని తీసుకొని బ్యాలెట్‌బాక్స్‌లో వేసిరావడం ఒక్కటే ఉంటుంది. ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికలు కూడా అలాగే తయారయ్యాయి. మీనాక్షిపై కేసున్న విషయం గురించి కాంగ్రెస్ నేతలే చెప్పారన్న భాజపా నాయకుల ఆరోపణలు పూర్తి నిరాధారం. ఆమెపై ఎఫ్‌ఐఆరే లేదు. శ్రీలత, శివకుమార్‌రెడ్డి అనే ఇద్దరి మధ్య ఉన్న ప్రైవేటు వివాదం ఆమెకేం సంబంధం? శివకుమార్‌రెడ్డిపై శ్రీలత 2022లో పార్టీకి ఫిర్యాదుచేస్తే అతడిని జిల్లా పార్టీ అధ్యక్షుడిగా తొలగించాం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఇవ్వలేదు. ప్రైవేటు వ్యక్తులు చేసిన ఫిర్యాదులో మీనాక్షి పేరును ప్రస్తావించారు కాబట్టే కోర్టు ఆమెకు ప్రతివాది హోదాలో సమన్లు జారీచేసింది. ఆమె కోర్టుకు వివరణ ఇస్తే దానిపై నిర్ణయం వెలువరిస్తుంది. ఎన్నికల అఫిడవిట్‌లో తెలపాల్సింది క్రిమినల్ కేసులే కానీ కోర్టులు ఇచ్చిన నోటీసుల గురించి కాదు. మోదీకి దేశంలో వెయ్యిమంది నోటీసులు ఇస్తే వాటన్నింటి గురించి అఫిడవిట్‌లో చెబుతారా?

**తప్పంతా ఆర్వోదే.. ఈసీది కాదు**

మీనాక్షి పిటిషన్‌ను తోసిపుచ్చడం ద్వారా సుప్రీంకోర్టు తప్పు చేయలేదు. ఇది ఎన్నిక వివాదం కాబట్టి ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోమని చెప్పింది. ఇక్కడ తప్పంతా రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్వో)దే ఈసీఐది కాదు. రిటర్నింగ్ అధికారి పూర్తి పక్షపాతంగా, ఒక పార్టీ కార్యకర్తగా వ్యవహరించారు. వాస్తవానికి భాజపాకు తగిన సంఖ్యా బలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టి ఓటు చోరీకి ప్రయత్నించింది. అది సాధ్యమయ్యే పరిస్థితి కనిపించకపోవడంతో నామినేషన్‌ను తిరస్కరింపజేయించి సీటు చోరీకి పాల్పడింది. మహిళలు, ప్రజాస్వామ్య వ్యతిరేకులైన గాడ్సే, కిమ్ జాంగ్ వున్ వీర భక్తులు.. మీనాక్షిని ఓడించి గాంధీ భావజాలాన్ని అంతమొందించాలని అనుకున్నారు. రేపు ఎన్నికల పిటిషన్‌లో ఆమె కచ్చితంగా గెలుస్తారు.

*** తృణమూల్ ఎంపీలు భాజపాలో విలీనం కావడం సాధ్యంకాదు**

పార్లమెంటులో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు 20 మంది వేర్పడి భాజపాలో విలీనం కావడం సాధ్యంకాదు. పార్లమెంటు, శాసనసభాపక్షాలు ఆయా పార్టీల్లో అంతర్భాగం తప్పితే అవే పార్టీలు కావు. అందువల్ల ఎప్పుడైనా విలీనం కావాలంటే పార్టీలో 2/3వంతు అంగీకరించాలి తప్పితే శాసనసభ, పార్లమెంటు పక్షంలో కాదు. పార్టీ నిర్ణయం లేకుండా విలీనం కావడం అసాధ్యం. అలాచేస్తే వారు అనర్హత కిందికి వస్తారు. రాష్ట్రంలో భారాస ఎమ్మెల్యేలెవరూ కాంగ్రెస్‌లో చేరలేదు. ఆ విషయాన్ని వారే స్పీకర్ ముందు స్వయంగా చెప్పారు. అందుకే వారెవ్వరికీ అనర్హత వర్తించలేదు.

*** పవన్‌కు ఎంత స్వేచ్ఛ ఉందో... స్పందించే స్వేచ్ఛ మాకూ ఉంటుంది**

తెలంగాణ గురించి మాట్లాడేందుకు పవన్ కల్యాణ్‌కు ఎంత స్వేచ్ఛ ఉందో ఆయన మాటలపై స్పందించే స్వేచ్ఛ మాకూ అంతే ఉంటుంది. ఆ స్వేచ్ఛతోనే పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. పవన్‌కల్యాణ్ కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం అన్నది నాచేతుల్లో లేదు. శాంతిభద్రతల సమస్యను దృష్టిలో ఉంచుకొని పోలీసులు తీసుకున్న నిర్ణయమది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సభలకు అనుమతులు తిరస్కరించిన సందర్భాలున్నాయి. దానికి ఉపముఖ్యమంత్రిగా పవన్‌కల్యాణ్ ఏం సమాధానం చెబుతారు? ఆయన తెలంగాణకు స్వేచ్ఛగా రావొచ్చు... పోటీ చేయొచ్చు... నాకెలాంటి అభ్యంతరమూ లేదు.

*** నేను హిట్లర్‌ను పొగడలేదు..**

నేను హైడ్రా పదం ఎలా వచ్చిందో చెప్పానే తప్పితే హిట్లర్‌ను పొగడడంకానీ, ఆయన రోల్‌మోడల్ అనికానీ చెప్పలేదు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారెవరైనా హిట్లర్‌ను పొగుడుతారా? అదంతా మీడియా సృష్టి.

# అధిక ధరకు ప్రైవేటు కరెంటు!

హైదరాబాద్: అధిక ధర చెల్లించి ప్రైవేటు కరెంటు కొనేందుకు తెలంగాణ జెన్‌కో సిద్ధమైంది. 'రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి' (ఈఆర్‌సీ) అనుమతి రాగానే.. కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకోవడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గ్రీన్‌కో అనే ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన 'పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంటు' (పీఎస్‌పీ) నుంచి 500 మెగావాట్ల విద్యుత్ కొనడానికి ఆ సంస్థకు జెన్‌కో తాజాగా 'లెటర్ ఆఫ్ అవార్డు' (ఎల్‌ఓఏ)ను జారీ చేసింది. పీఎస్‌పీల నుంచి 2 వేల మెగావాట్ల కరెంటు కొనుగోలుకు ఇటీవల జెన్‌కో టెండర్లు పిలిచింది. 500 మెగావాట్ల విక్రయానికి గ్రీన్‌కో ఒక్కటే టెండర్ వేసినా జెన్‌కో ఆమోదించింది. దీని వెనుక ఒత్తిళ్లు వచ్చినట్లు ఆరోపణలున్నాయి. ఒక మెగావాట్‌కు ఏడాదికి రూ.1.23 కోట్ల చొప్పున గ్రీన్‌కోకు చెల్లిస్తామని ఎల్‌ఓఏలో తెలిపింది. దీని ప్రకారం ఒక యూనిట్ కరెంటు కొనుగోలుకు రూ.6.96 అవుతుందని అంచనా వేసింది. కానీ పన్నులు, ఇతర ఖర్చులు, నష్టాలన్నీ కలిపితే అది కనీసం రూ.8.48 అవుతుందని తెలుస్తోంది.

**ఆర్థికభారం ఎలా పడుతుందంటే..**

* పీఎస్‌పీ అంటే.. రెండు జలాశయాలను నిర్మించి కరెంటు ఉత్పత్తి చేస్తారు. భూమిపై ఉన్న జలాశయం నుంచి కొండపై ఎత్తులో ఉన్న మరో జలాశయానికి నీటిని పగటిపూట ఎత్తిపోస్తారు. ఇందుకోసం మోటార్లను నడపటానికి తెలంగాణ జెన్‌కో రోజూ పగలు 10 గంటల పాటు సౌరవిద్యుత్‌ను యూనిట్ రూ.2.03కి కొని గ్రీన్‌కోకు సరఫరా చేయాలని నిర్ణయించారు.
* 2025 ఏప్రిల్ నుంచి 2026 జనవరి వరకూ.. భారత ఇంధన ఎక్స్ఛేంజీలో కరెంటు యూనిట్ సగటు రేటు రూ.2.03. ఇదే రేటుకు రాబోయే ఐదేళ్ల పాటు కొని ఇస్తామని జెన్‌కో తెలపడం గమనార్హం. సరఫరా నష్టం 25 శాతాన్ని లెక్కలోకి తీసుకుంటే ఈ ధర యూనిట్‌కు రూ.2.68 అవుతుందని అంచనా.
* ఎక్స్ఛేంజీలో ప్రతి పావుగంటకు యూనిట్ రేటు మారిపోతుంటుంది. గత ఏడాది సగటు రేటు రూ.2.03.. రాబోయే ఐదేళ్ల పాటు ఉంటుందని ఎలా నిర్ణయిస్తారనేది కీలకప్రశ్న. ధర పెరిగితే ఆ మేరకు కొనుగోలు భారం కూడా పెరుగుతుంది.
* పగలు పైన ఉన్న జలాశయానికి ఎత్తిపోసిన నీటిని.. తిరిగి ఉదయం, సాయంత్రం 6 నుంచి 10 గంటల మధ్య కింద రిజర్వాయర్‌కు వదిలి అవసరమైనప్పుడు కరెంటును ఉత్పత్తి చేస్తారు. ఈ కరెంటుకు యూనిట్‌కు రూ.4.28 చొప్పున చెల్లిస్తామని జెన్‌కో తెలిపింది. దీంతో పాటు పగలు కొని ఇచ్చే దానికి ఎక్స్ఛేంజీకి చెల్లించే రూ.2.68 కూడా కలిపి మొత్తం యూనిట్‌కు రూ.6.96గా నిర్ణయించింది.

# కాంగ్రెస్ ఓట్లను కట్ చేసే భూతమే 'సర్': పొంగులేటి

హైదరాబాద్: కాంగ్రెస్ బలంగా ఉన్నచోట పార్టీ ఓట్లను తొలగించే భూతమే 'సర్' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష ప్రభుత్వాలే లక్ష్యంగా ప్రజాస్వామ్య విరుద్ధ కుట్రలకు తెరలేపిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. సర్‌పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల అవగాహన శిక్షణ శిబిరంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

**ఎస్ఐఆర్ ఒక దొంగదారి చర్య..**

కేంద్ర ప్రభుత్వం చట్టం రూపంలో తీసుకువచ్చిన 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం లాంటిది. ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యనే. కాంగ్రెస్ పార్టీకి ఎక్కడైతే ఓట్లు ఎక్కువగా ఉన్నాయో.. అక్కడ ఒక పద్ధతి ప్రకారం దాదాపు 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి వాటిని జాబితా నుంచి తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోంది. ఓటరు వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ తప్పులు (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని ఉండడం) ఉన్నా వాటన్నింటినీ సాకుగా చూపి ఓట్లను లేపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీహార్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి సక్సెస్ అయ్యారు. అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణలోనూ ప్రయోగించాలని చూస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలి అని పొంగులేటి పిలుపునిచ్చారు.

**రాజ్యసభ స్థానాన్ని దొంగిలించారు..**

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఉదంతాన్ని పొంగులేటి ప్రస్తావించారు. "మీనాక్షి నటరాజన్‌కు కావలసిన ఓట్ల కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ పాత ఎఫ్ఐఆర్ కాగితాన్ని సాకుగా చూపారు. ఎన్నికల అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్రమంగా ఆమె నామినేషన్‌ను తిరస్కరింపజేశారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన ఒక రాజ్యసభ స్థానాన్ని వాళ్లు దొంగిలించారు. నేడు కేంద్ర ప్రభుత్వం ఏకంగా సీట్లనే దొంగిలించే దుస్థితికి దిగజారింది అని పొంగులేటి దుయ్యబట్టారు. బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలోని ప్రతిష్ఠాత్మక దర్యాప్తు సంస్థలను వేట కుక్కల్లా వాడుకుంటోందని మంత్రి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్న సీబీఐ, ఈడీ, ఇన్‌కమ్ టాక్స్ సంస్థలను అడ్డం పెట్టుకుని, వేరే పార్టీల తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారు. దేశంలో బీజేపీయేతర ప్రభుత్వాలు ఎక్కడ ఉన్నా ఇదే రకమైన దుర్మార్గపు పరిపాలన సాగుతోంది అని ఆయన ఫైరయ్యారు.

# మోదీ హయాంలో అద్భుత శక్తిగా భారత్

హైదరాబాద్: ప్రధాని మోదీ పాలనలో మొబైళ్ల నుంచి మిసైళ్ల వరకు ఏదైనా దేశీయంగా తయారు చేసే అద్భుత శక్తిగా భారత్ ఎదిగిందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులిచ్చిందని, 2014 ముందుతో పోలిస్తే జాతీయ రహదారులు రెట్టింపు మంజూరు చేశామని, ఐదు వందేభారత్‌లు, ఆరు అమృత్‌భారత్ రైళ్లను రాష్ట్రానికి కేటాయించామని తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్‌లో జరిగిన మేధావుల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావుతోపాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. 'గత 12 ఏళ్లలో తెలంగాణకు అనేక ప్రాజెక్టులు మంజూరయ్యాయి. ఒకప్పుడు ఉమ్మడి ఏపీకి రైల్వే బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు మాత్రమే దక్కేవి. ఇప్పుడు ఒక తెలంగాణకే ఏటా రూ.5,500 కోట్ల వరకు కేంద్రం ఇస్తోంది. రాష్ట్రానికి పీఎం మిత్ర టెక్స్‌టైల్ పార్కు వంటి బృహత్తర ప్రాజెక్టు మంజూరైంది. మోదీ వచ్చాక ప్రతి రూపాయి దేశ భద్రతకు, అభివృద్ధి కోసమే వెచ్చిస్తున్నారు. 12 ఏళ్లలో దేశంలో ఏకంగా 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి విముక్తి చేయడమే ఇందుకు నిదర్శనం. మావోయిస్టుల తుపాకుల మోతలు వినిపించే చోట.. బడి గంటలు వినిపించాలన్నదే మా సంకల్పం. రక్షణరంగ బడ్జెట్‌ను రూ.7 లక్షల కోట్లకుపైగా పెంచాం. ఫలితంగా ఆపరేషన్ సిందూర్ లాంటివి విజయవంతంగా చేసి పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పాం' అని పేర్కొన్నారు.

**సేవకుడిలా పనిచేస్తున్నారు**

దేశానికి మోదీ ప్రధాన మంత్రిగా కాకుండా ప్రధాన సేవకుడిగా పనిచేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇంతకు ముందు రాష్ట్రాల మధ్య పోటీ ఉండేది కాదని, మోదీ సీఎంగా గుజరాత్‌ను అభివృద్ధి చేశాక అన్ని రాష్ట్రాల సీఎంలు అలా తయారు చేసేందుకు పోటీపడుతున్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రైక్స్ లాంటివి విజయవంతంగా చేపట్టి రాజ్‌నాథ్ సింగ్ భారతదేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. టీ అమ్మిన వ్యక్తి దేశ ప్రధాని కావడం మన ప్రజాస్వామ్య వ్యవస్థకు అద్దం పడుతోందని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మూడో స్థానమే

హైదరాబాద్: "కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. ప్రతి ఇంటికి రూ.2.5 లక్షలు ఇస్తామన్నారు. ఒక్క కుటుంబానికైనా వచ్చిందా? రూ.లక్షల కోట్ల భూములమ్మి ఏం చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో వైఫల్యాలు, హామీల మోసాలతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడోస్థానానికే పరిమితమవుతుంది" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో ఆయన మీడియాతో పలు అంశాలపై ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "వచ్చే ఎన్నికల్లో ఎలాంటి పొత్తులుండవు. మా గత పాలనపై ప్రజల్లో కొన్ని అంశాల్లో అసంతృప్తి ఉంది. దీనిపై మేము ఆత్మపరిశీలన చేసుకున్నాం. ప్రజలు సూచించిన లోపాలను సరిదిద్దుకొని ముందుకుపోతున్నాం. మా అధినేత కేసీఆర్ బస్సు యాత్ర చేస్తారు. ఎప్పుడనేది ఆయనే నిర్ణయిస్తారు. రానున్న ఎన్నికల్లో విజయం భారాసదే. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ సరి కాదు. ఈ అంశంలో ఎన్నికల కమిషన్ తప్పు చేసింది. ఝార్ఖండ్‌లో ఇలాంటి నామినేషన్‌ను అప్రూవ్ చేసి.. మీనాక్షిది తిరస్కరించడం తప్పే. ఆమెకు ఇక్కడ సొంత పార్టీ నేతలే వెన్నుపోటు పొడిచారు. ఈ కుట్రకు పాల్పడిన ఆ అంతర్గత ద్రోహులెవరో రాహుల్‌గాంధీ కనుక్కోవాలి.

# రోజుకు వాహనానికి 200 లీటర్ల డీజిల్ మాత్రమే

ఢిల్లీ: డీజిల్ రిటెయిల్ విక్రయాలపై ప్రభుత్వం పరిమితులు విధించింది. రోజుకు ఒక వాహనానికి గరిష్ఠంగా 200 లీటర్లు మాత్రమే డీజిల్ విక్రయించాలని ఆదేశించింది. పారిశ్రామిక, వాణిజ్య, సంస్థాగత వినియోగదారులు ఇకపై బంకుల నుంచి పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయడాన్ని పూర్తిగా నిషేధించారు. వారు తమ అవసరాల కోసం సొంతంగా ఉన్న కన్జూమర్ పంప్స్ ద్వారానే ఇంధనాన్ని సమకూర్చుకోవాల్సి ఉంటుంది.

**ఇంధనం ఇలా నింపాలి**

బంకుల్లో డీజిల్‌ను నేరుగా వాహనం ఇంధన ట్యాంక్ లేదా పెసో (పెట్రోలియం అండ్ ఎక్స్‌ప్లోజివ్స్ సేఫ్టీ ఆర్గనైజేషన్) ఆమోదించిన కంటెయినర్లలో మాత్రమే నింపాలి. ఈ విధంగా కొనుగోలు చేసిన డీజిల్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ మరొకరికి తిరిగి విక్రయించకూడదు.

**కొరత తలెత్తకుండా చూసేందుకే**

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా తలెత్తిన సరఫరా ఇబ్బందుల వల్ల, దేశంలో డీజిల్‌కు కొరత రాకుండా చూడటానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ బంకుల నుంచి జరిగే బల్క్ కొనుగోళ్లను నియంత్రించాలని జూన్ 11న చమురు మార్కెటింగ్ కంపెనీలను పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఈ కొత్త నిబంధనలు ప్రాథమికంగా 90 రోజుల పాటు అమల్లో ఉంటాయి.

**ధరల వ్యత్యాసమే కారణం**

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ముడిచమురు ధర భారీగా పెరిగింది. కానీ ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెట్రోల్, డీజిల్ రిటెయిల్ ధరలను అదుపులో ఉంచాయి. దీంతో వాణిజ్య అవసరాలకు విక్రయించే (బల్క్), రిటెయిల్ ధరలకు మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడింది. ఉదాహరణకు దిల్లీలో లీటర్ డీజిల్ రిటెయిల్ ధర రూ.95.20 కాగా.. బల్క్ ధర లీటరు రూ.134.50. ఈ నేపథ్యంలోనే టెలికాం టవర్లు, ఫ్యాక్టరీలు, విద్యుత్తు జనరేటర్ల కోసం పారిశ్రామిక సంస్థలతో పాటు ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ బస్సులు, ట్రక్ కంపెనీలు కూడా మార్కెట్ రేటుకు ఇంధనాన్ని కొనుగోలు చేయకుండా, సాధారణ పెట్రోల్ బంకులను ఆశ్రయించడం మొదలుపెట్టాయి. ప్రైవేట్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ ధర ఎక్కువగా ఉంచడంతో.. అత్యధికులు ప్రభుత్వ రంగ కంపెనీలైన బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఐఓసీ బంకులకే పోటెత్తుతున్నారు. ఫలితంగా మేలో ప్రభుత్వ కంపెనీల పెట్రోల్ అమ్మకాలు 4.8%, డీజిల్ విక్రయాలు 6.4% అసాధారణంగా పెరిగాయి.

# ఊపందుకుంటున్న జెన్ జెడ్ ఉద్యమాలు

నేపాల్, శ్రీలంక తో పాటు పలు దేశాల్లోనూ జెన్ జెడ్ ఉద్యమాలు ఊపందుకుంటున్నాయి. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేపడుతున్నారు. తాజాగా ఇండోనేషియా రాజధాని జకార్తాలో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిళ్ల నేపథ్యంలో ఇంధనం , ఆహార ధరలను తగ్గించాలని గళమెత్తారు. ఖరీదైన ప్రభుత్వ వ్యయ కార్యక్రమాలను వెనక్కి తీసుకోవాలని అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కోరుతూ జకార్తాలో శుక్రవారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నమాజ్ అనంతరం, నిరసనకారులు నగరంలోని ఒక ముఖ్య ప్రదేశమైన హోటల్ ఇండోనేషియా ట్రాఫిక్ సర్కిల్ వైపు కవాతు చేయడానికి ప్రయత్నించారు. అధికారులు వారిలో చాలా మందిని అడ్డుకున్నారు . అధ్యక్ష భవనానికి దారితీసే వీధులను కూడా మూసివేశారు. అక్కడ ఆరుగురికి పైగా పోలీసులు , సైనికులను మోహరించారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం ప్రారంభించినప్పటి నుంచి పెరిగిన ఇంధన ధరల ఫలితంగా జీవన వ్యయాలు పెరిగాయని నిరసనకారులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. వారిలో చాలామంది పసుపు రంగు యూనివర్సిటీ జాకెట్లు ధరించారు.

**ప్రభుత్వ వైఫల్యంపై ఆగ్రహం**

ప్రభుత్వ వ్యయాలలో వృథాగా కోతలు, ఇంధన ధరలు, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడం, ఉచిత పౌష్టికాహార పథకం , గ్రామీణ ప్రాంతాల పునరుజ్జీవన ప్రణాళిక వంటి ప్రధాన ప్రభుత్వ కార్యక్రమాలను నిలిపివేయడం వంటి ఐదు కీలక డిమాండ్లను నిరసనకారులు వివరించారు. ఈ ఒక్క సంవత్సరంలోనే సుమారు 268 ట్రిలియన్ రూపియాలు (15 బిలియన్ డాలర్లు) ఖర్చయ్యే ఈ ఉచిత భోజన కార్యక్రమం, పేదరికం , పోషకాహార లోపాన్ని తగ్గించే లక్ష్యంతో ఉంది. అయితే, భారీ అవినీతి విచారణ నేపథ్యంలో ప్రబోవో ఇటీవల ఈ కార్యక్రమ అధిపతిని తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ల్యాండ్ పూలింగ్ విధానంలో భూసేకరణ

హైదరాబాద్: ల్యాండ్ పూలింగ్ విధానంలో భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆదాయ వనరుల పెంపునకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన ఆదాయ వనరుల సమీకరణ మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ... "రాష్ట్రానికి పన్నుల వసూళ్ల ద్వారా ఆదాయాన్ని గరిష్ఠ స్థాయిలో రాబట్టేందుకు వాణిజ్యపన్నుల శాఖలో ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. జాతీయ స్థాయిలో కీలక నిర్ణయాలు తీసుకునే జీఎస్టీ ఫిట్‌మెంట్ కమిటీలో తెలంగాణకు కచ్చితంగా ప్రాతినిధ్యం దక్కేలా చర్యలు తీసుకుంటే రాష్ట్ర ప్రయోజనాలను సమర్థంగా కాపాడుకోవచ్చు. రాష్ట్ర ఆదాయంలో కీలకమైన ఎక్సైజ్ శాఖ నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలి. ఎసైన్డ్ భూములపై రెవెన్యూ శాఖతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి. జిల్లాల వారీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించేందుకు తక్షణమే జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలి. భూముల మోనిటైజేషన్, ల్యాండ్ పూలింగ్ విధానంలో భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి" అని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలోని ప్రభుత్వ భూముల విక్రయం(మోనిటైజేషన్)పై అధికారులు సిద్ధం చేసిన సమగ్ర ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించారు. "గతంలో ఉప్పల్ భగాయత్ ప్రాజెక్ట్ విజయవంతం కాగా... మోకిలా, బుద్వేల్‌లలోనూ మంచి ఫలితాలు వచ్చాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని లింగాలఘణపురం మండలం, నవాబు పేట గ్రామ కేంద్రంలో శుక్రవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి సుమారు 12:05 గంటల సమయంలో వరి ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ (టీఎస్ 04యుబి9999) మరియు స్విఫ్ట్ కారు (ఏపీ 36Aయు8350) ఎదురెదు రుగా ఢీకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లారీ సూర్యాపేట వైపు వెళ్తుండగా, స్విఫ్ట్ కారు జనగామ వైపు వస్తున్న సమయంలో నవాబుపేట గ్రామ కేంద్రం వద్ద ప్రమాదం జరిగింది. ఢీకొన్న ప్రభావానికి కారు పూర్తిగా ధ్వం సమైంది. ఈ ప్రమాదంలో కారులో ప్ర యాణిస్తున్న ఎం.డి. ఇమ్రాన్ (28), తం డ్రి ఖాజా,కాజీపేట నివాసి, కారు డ్రైవర్ ఎం.డి.సుభాని (30) అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపా రు. అలాగే ఎం.డి.మసీద్ (బొక్కలగడ్డ, హనుమకొండ), ఎం.డి.నూర్ (ఖమ్మం), సమీర్ (బొక్కలగడ్డ, హనుమకొండ) తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న లింగాల ఘణపురం పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసు పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# మత్తు పదార్థాలను నియంత్రించాలి

* **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా: కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్లో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా చర్యల అమలు,మత్తు పదార్థాల నిర్మూలనపై శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు,స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టులు వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, చట్ట విరుద్ధంగా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో, ఆర్ అండ్ బి ఈ,ఈ వేణు, డీఎస్పీలు ,జిల్లా రవాణా శాఖ అధికారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు ,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సమష్టి కృషి చేయాలి




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో భారీ సంఖ్యలో కేసుల పరిష్కారానికి అధికారులు,న్యాయవాదులు సమన్వయంతోపనిచేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్యచంద్రకళ సూచించారు. శుక్రవారం పోలీసు అధికారులు, న్యాయవాదులతో విడివిడిగా నిర్వహించిన సమావేశాల్లో ఆమె మాట్లాడారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను గుర్తించి, ఇరుపక్షాలకు అవగాహన కల్పించడం ద్వారా ఎక్కువ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరించుకుంటే సమయం, ధనం ఆదా కావడంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని పేర్కొన్నారు. సివిల్ కేసుల్లో రాజీ కుదిరిన వారికి చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అదనపు ఎస్పీ ఏ. నరేష్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, డీఎస్పీలు, ఎక్సైజ్ అధికారులు, సీఐలు, ఎస్సైలు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

**: అగ్రికల్చర్ అధికారిణి పిలుపు**

ప్రజాస్ఫూర్తి , ఖమ్మం: పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అగ్రికల్చర్ అధికారిణి రాధిక ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రగతి ప్రణాళికలో వెజ్ @ నాన్ వెజ్ మార్కెట్లో ప్లాస్టిక్ వాడకాన్ని నియత్రించటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్ తో కలసి జాబ్ కార్డులు పంపిణి చేసారు.



## ప్రజలకు మౌలిక వసతులను

# నిర్వహణ చేయలేని అధ్వాన స్థితిలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం

* **కేటీఆర్ కి తమ సమస్యలను వివరించిన కొంపల్లి శ్వేతశుభం రెసిడెన్స్ వాసులు**

జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : ప్రజలకు మౌలిక వసతులను నిర్వహణ చేయలేని అధ్వాన స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని నంది నగర్ లోని వారి నివాసంలో సిఎంసీ కొంపల్లి సర్కిల్ శ్వేతా శుభం రెసిడెన్సి ఐటీ ఉద్యోగులు కలిసి కాంగ్రెస్ పాలనలో వారు పడుతున్న అవస్థలను కేటీఆర్ కి వివరించారు. ఈ సందర్భంగా శ్వేతా శుభం రెసిడెన్స్ వాసులు, ఐటీ ఉద్యోగులు.... బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోజు విడిచి రోజు త్రాగునీటి సరఫరాతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేవారిమన్నారు.



ఇప్పుడు ఐదు రోజులకు ఒకసారి లో ప్రెజర్ తో నీటి సరఫరా జరుగుతుందని తద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. బోయిన్పల్లి నుంచి సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపడుతున్న ఫ్లైఓవర్ పనులు పర్యావేక్షణ లోపంతో గత రెండు సంవత్సరాలుగా పూర్తిగా నిలిచిపోయాయని అన్నారు. మెట్రో విస్తరణలో భాగంగా కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు చేపడతామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, మెట్రో విస్తరణ పనుల విషయంలో ఎటువంటి ముందడుగు వేయకపోవడంతో రోజురోజుకు హైదరాబాద్ లో పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందితో ప్రయాణంలో తీవ్ర అవస్థలు పడుతున్నామన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అసెంబ్లీతోపాటు పలు వేదికలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినా ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేదని విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలాది కోట్ల రూపాయలతో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ హైదరాబాద్ నగరానికి పెట్టుబడులను తీసుకువస్తూ ఎంతో అభివృద్ధి పరిచామన్నారు. శ్వేతా శుభం రెసిడెన్స్ వాసుల సమస్యల గురించి ప్రభుత్వంపై పోరాటం చేసి త్రాగునీటి సరఫరా సమస్యతో పాటు నిలిచిపోయిన ఫ్లైఓవర్ పనులను ప్రారంభంతో పాటు నార్త్ సిటీకి మెట్రోను సాధిస్తామని హామీ ఇచ్చారు.

# చాక్‌పీస్ పట్టి ఉపాధ్యాయుడిగా మారిన డీసీపీ



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ చాక్‌పీస్ పట్టి ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించడం విశేషంగా నిలిచింది. బ్లాక్‌బోర్డుపై రోడ్ సేఫ్టీకి సంబంధించిన అంశాలను స్వయంగా రాస్తూ, రహదారి భద్రతపై విద్యార్థులకు పాఠాలు చెప్పారు. హెల్మెట్ ధరించడం,సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం, వాహన బీమా ప్రాముఖ్యత వంటి అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా ఇంట్లో గుర్తు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. చిన్నారులు కూడా ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుని కుటుంబ సభ్యులకు తెలియజేయడం ద్వారా ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేసి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యే జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే శక్తి అని పేర్కొంటూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్ర ధాన అర్చకులు సాంబమూర్తి శర్మ,శివా జీ ఫౌండేషన్ సభ్యులు ప్రభాకర్, సిరిపు రం వినయ్, మామిడాల భరత్,హర్షిత్,గణేష్, వినీత్, సాయి తేజ, ఆకర్ష, సా యి ప్రసాద్, సందీప్, దిలీప్, కిరణ్, శ్రీ కాంత్ తదితరులు, పాల్గొన్నారు.



## విద్యార్థుల నాణ్యమైన విద్య కోసం

# కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది

* **బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి తెలిపారు. శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మనబడి మన బాధ్యత స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో దేశంలో విద్య, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత లభిస్తోందన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ గత ఏడాది కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు సుమారు 20000 సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారని, పరీక్ష ఫీజులను సైతం తన వ్యక్తిగత వేతనం ద్వారా చెల్లించారని కొనియాడారు. ఈ ఏడాది కూడా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు చెప్పారు. స్వచ్ఛ పాఠశాల ద్వారా పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, 13న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగబోయే స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్లలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, ఆవునూరు గ్రామ సర్పంచ్ నక్క దాసరి రవి, పోతుగల్ గ్రామ ఉప సర్పంచ్ కోలా కృష్ణ గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లీశ్వరి, గోపి, బీజేపీ సీనియర్ నాయకులు చిగురు వెంకన్న, శ్రీనివాసరావు, వరి వెంకటేష్, పొన్నం అనిల్, వేణు, బాద నరేష్, రాజేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో పనిచేస్తున్న చిన్నారులను గుర్తించి రక్షించాలి

* **జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ సూచించారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని వివిధ పరిశ్రమలు, వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న బాలలను గుర్తించి వారిని రక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. చిన్నారుల విద్య, భవిష్యత్తుకు భంగం కలిగించే బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా అరికట్టేందుకు నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పారా లీగల్ వాలంటీర్లు, కార్మిక శాఖ, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలు, పట్టణాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. బాల కార్మికులను పనుల్లో పెట్టుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, చిన్నారులను విద్యా ప్రవాహంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అదనపు ఎస్పీ ఏ. నరేష్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, డీఎస్పీలు సంపత్‌రావు, సూర్యనారాయణ, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.


# ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

* **బి ఆర్ ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బి ఆర్ ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న వివిధ సమస్యలపై శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని మండిపడ్డారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోందని, మౌలిక వసతులు లేక, తాగునీటి సమస్యలతో, మరుగుదొడ్ల కొరత, తరగతి గదుల సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది వారి చదువుపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతదూరమైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు మట్టేశ్రీనివాస్, అరెల్లి వినయ్, సదుల శేఖర్, అనుముల శివ, శశి, రాజు తదితరులు పాల్గొన్నారు.


# డాక్టర్ వివేక్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఇందిరా నగర్ లో శుక్రవారం డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ పుట్టిన రోజు సందర్భంగా 50 మొక్కలు నాటరు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు సంబందించిన ప్లే కార్డులు పట్టుకొని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ రోజుకు పెరిగి పోతున్నా కాలుష్యాన్ని నివారించాలంటే విరివిరి మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు. డి ఎస్ ఎఫ్ ఐ అభిమానులు.హరిత మిత్ర జాతీయ ఆవార్డు గ్రహీత దైద హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోంది

* **బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజుద్దీన్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: దేశంలో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే విధంగా బీజేపీ వ్యవహరిస్తోందని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజుద్దీన్ విమర్శించారు. శుక్రవారం మెదక్‌లోని గుల్షన్ క్లబ్‌లో కాంగ్రెస్ నాయకుడు రవితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు చోరీ నుంచి సీటు చోరీ వరకు బీజేపీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజల తీర్పును గౌరవించకుండా అధికారాన్నికైవసం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. తెలంగాణలో ఇలాంటి రాజకీయ కుట్రలు విజయవంతం కావని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలే ప్రధాన బలమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

* **మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**




ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, విధి నిర్వహణలో లోపాలు గుర్తించిన అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ క్రమశిక్షణకు పెద్దపీట వేస్తున్న మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, శుక్రవారం మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించి, వాటి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ సీఐ మహేష్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాదం.. రెండు ఇసుక లారీలు ఢీ



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని నిడి గొండ ఏశ్వంతపూర్ రహదారి మార్గం లో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చే సుకుంది. రహదారి పక్కన ఆగి ఉన్న ఇసుక లారీని వెనుక నుంచి వస్తున్న మరో ఇసుక లారీ ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో రెండు వాహనాలు స్వల్పం గా దెబ్బతిన్నాయి. ప్రమాద సమయం లో వాహనాల్లో ఉన్న డ్రైవర్లు, సిబ్బంది సురక్షితంగా బయటపడటంతో ఎలాం టి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదం జరి గిన వెంటనే స్థానికులు సంఘటనా స్థ లానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఈ ఘటనతో కొంత సేపు రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, అనంతరం పరిస్థితి సాధార ణ స్థితికి చేరుకుంది. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియా ల్సి ఉంది. అజాగ్రత్తగా వాహనాలు నడ పడం, ముందున్న వాహనాల నుంచి త గినంత దూరం పాటించకపోడం వంటి కారణాల వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొ న్నారు. పోలీసులు ఘటన పై వివరాలు సేకరిస్తున్నారు.

# నర్సాపూర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై న్యాయ సదస్సు




నర్సాపూర్, ప్రజాస్ఫూర్తి : నర్సాపూర్ మండలం తుల్జారంపేటలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ,మెదక్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మండలంలోని తుల్జారంపేట గ్రామ డ్వాక్రా సంఘంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లీగల్ సర్వీస్ న్యాయవాది జె.రాజు నాయక్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపంగా మారిందని, దీని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. చదువుకోవాల్సిన వయస్సులో ఉన్న బాలబాలికలను పనుల్లో పెట్టకుండా, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్ల సౌకర్యాలను వినియోగించుకుని వారికి నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.

# రక్తదానంపై రేడియోలో అవగాహన



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జెబి బాలు ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం స్టేషన్‌లో గురువారం ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో రక్త దాతలను తయారు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని, ఎవరు కూడా రక్తం అందక చనిపోకూడదని ఆకాంక్షించారు. తమతో కలిసి సేవలు అందించేందుకు ఆసక్తి గలవారు ముందుకు రావాలని శ్రోతలను కోరారు. బాలు అందిస్తున్న సేవలకు గాను రేడియో స్టేషన్ సిబ్బంది బాలును ఘనంగా సత్కరించారు.

## ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఇన్ సర్వీస్

# ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : ప్రత్యేక జీవో తీసుకువచ్చి ప్రభుత్వం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్ గౌడ్ కోరారు. శుక్రవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఎన్ సి టి ఈ నిబంధనలకు అనుగుణంగా 2025 సెప్టెంబర్లో సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది. దీనితో అందోళన చెందిన సర్వీస్ ఉపాధ్యాయులు 65 రివ్యూ పిటిషన్లు వేశారు, నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ అ రివ్యూలను కొట్టివేస్తూ 2028 ఆగష్టు 31 లోపు ఇన్ సర్వీస్టీచర్స్కు చివరి అవకాశంగా తీర్పు ఇచ్చినది. దీని ప్రకారం సర్వీస్ రిమూవ్ చేసేఅవకాశం ఉంది. తెలంగాణలో 30,000 మంది ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావాల్సినఅవసరం ఉంది. ఇటీవల ప్రత్యేకంగా 2సార్లు టెట్ నిర్వహణ చేస్తామనేరాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కాస్త ఊరట మాత్రమే. విద్యా హక్కు చట్టం అమలు ద్వారా టెట్ అంశం ప్రస్తావనజరిగింది. 1 ఏప్రిల్, 2010 పూర్వం న్యాయ బద్ధంగా నోటిఫికేషన్ వచ్చినియామకం అయిన ఉపాధ్యాయులకు ఆనాడు టెట్ ప్రస్తావన లేదు. తర్వాత నోటిఫికేషన్లో టెట్ అర్హత అధారంగానే నియామకాలు జరుగుతున్నాయి. ఏప్రిల్ 1,2010 rte రూల్స్ అనుగుణంగా ఎన్ సి టి ఈ టెట్ నిబంధనలుచేర్చింది. ఈ నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది. ఇది ఇన్ సర్వీస్ఉపాధ్యాయులకు అన్యాయం కల్గిస్తుంది. గత 30 సంవత్సరాలనుండి ఉపాధ్యాయులు ఎంపిక చేసుకున్న విషయంలో భోదిస్తున్నారు. టెట్ లో మాత్రం అన్ని విషయాలు కలిపి పరీక్షలుపెట్టడం జరుగుతుంది. భాష ఉపాధ్యాయులకు, ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా తమ బోధనకుసంబంధం లేని సబ్జెక్టు చదవి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఉంది. అలాంటిప్పుడుప్రత్యేకంగా టెట్ ఎన్ని సార్లు పెట్టిన ప్రయోజనం లేదనే భావన ఉపాధ్యాయుల్లో ఉంది.పైగా ఎస్సీఈఆర్టీ ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో, దీక్ష, నిష్ట లాంటి అనేకఆన్లైన్ వృత్యంతర శిక్షణ ఇస్తూనే ఉన్నారు. తద్వారా సమకాలిన పరిస్థితులకు అనుగుణంగాఉపాధ్యాయులు. నేర్చుకుంటున్నారు. ఇది అసంబద్ధ నిర్ణయంగా తపస్ అనేక మార్లుప్రభుత్వాలకు నివేదించింది. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్సుద్వారా కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినేన్స్ తెచ్చి ఏప్రిల్ 1,2010 కన్న ముందువేసిన నోటిఫికేషన్ ద్వారా నియమాలు అయిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకుటెట్ నుండి మినహాయింపునుకోరుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం ప్రభుత్వంను ఒప్పించేలాతగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి ఇరుగు శ్రీరాం, రాష్ట్ర వెబ్ కన్వీనర్ కంచనపల్లివిజయ్‌కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు దోటి కిషన్ ప్రసాద్, జిల్లా కోశాధికారి నంద్యాల నర్సిరెడ్డి, మునుగోడు మండల అధ్యక్షుడు మిర్యాలమురళి,నల్లగొండ రూరల్ శాఖ ప్రధాన కార్యదర్శి నిమ్మనగోటి రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కు బదులుగా ప్రత్యామ్నాయ ఉత్పత్తులు వాడాలి

* **మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ప్రజలు తమ నిత్యావసరాల కోసం ప్లాస్టిక్ కవర్ లు, ప్లేట్ ల వినియోగం తగ్గించి స్టీల్ గ్లాసులు, ప్లేట్ లు, క్లాత్ సంచులు వాడాలని, మోదుగు ఆకులతో తయారు చేసే ప్లేట్ లను శుభకార్యాలలో వినియోగం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. మున్సిపల్ కార్యాలయం నందు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే వ్యూహాలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్‌కు ప్రత్యామ్నాయాల వినియోగం పై స్థానిక వ్యాపారులకు జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను పరిరక్షించి, ప్రజారోగ్యాన్ని కాపాడడం అత్యంత అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవగాహన ప్రదర్శన స్టాల్‌ను ఏర్పాటు చేసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్‌కు పర్యావరణహిత ప్రత్యామ్నాయాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ క్లాత్ సంచులు పంపిణీ చేశారు. పాల్గొన్న వారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారణ పై తమ సూచనలు, సలహాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పిసిబి పర్యావరణ శాస్త్రవేత్త పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివ ప్రసాద్, టిఎంసి శ్వేత, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుద్దిన్,ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూములు, రిజిస్టర్డ్ ప్లాట్లపై

# విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలి

* **మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి**



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి : న్యాయబద్ధమైన పట్టా భూములు , రిజిస్టర్డ్ ప్లాట్లపై విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేసి రిజిస్ట్రేషన్లు పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్, బోడుప్పల్ మున్సిపల్ సర్కిల్స్ పరిధిలోని పట్టా భూములు, రిజిస్టర్డ్ ప్లాట్లను తాజాగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో చేర్చడంపై తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో చెంగిచెర్ల చౌరస్తాలోని హోటల్ తులిప్స్ గ్రాండ్‌లో నిరహించిన అత్యవసర రౌండ్ టేబుల్ సమావేశంలో కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, ఘట్కేసర్ , మేడిపల్లి మండలాల పరిధిలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లు, ప్లాట్ కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, పట్టా భూములు , ఇప్పటికే రిజిస్ట్రేషన్ పూర్తయిన ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వేలాది మంది ప్రజలు, భూ యజమానులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం వల్ల రియల్ ఎస్టేట్ రంగంతో పాటు సాధారణ ప్రజలకు కూడా భారీ నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించాలని, త్వరలోనే మేడ్చల్ జిల్లా కలెక్టర్‌తో సమావేశమై సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను వివరించి నిషేధిత జాబితా నుంచి అర్హమైన పట్టా భూములను తొలగించేలా చర్యలు చేపట్టడం, ప్రభుత్వం ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ షాడగొండ కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సామ సతీష్‌రెడ్డి, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, అరుణ్, శశిధర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి పూర్ణచందర్,యాదగిరి, బిక్షపతి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పాత బజార్‌లో రీడింగ్ రూమ్ ఏర్పాటు చెయ్యాలి

* **టీపీ జెఎసి డిమాండ్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ ప్రాంతంలో విద్యార్థులు,నిరుద్యోగ యువత,మహిళలు,పాఠకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా టీపి జెఎసి జిల్లా కన్వీనర్ మామిడాల సత్యనారాయణ, స్టేట్ కోకన్వీనర్ మైస శ్రీనివాసులు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయం కొత్త బజార్‌లో మాత్రమే ఉండటం వల్ల పాత బజార్ పరిధిలోని 19 వార్డుల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు,నిరుద్యోగ యువత దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం వల్ల సమయం,ఖర్చు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. పాత బజార్ ప్రాంతంలో ఆధునిక వసతులతో కూడిన రీడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఉద్యోగాలకు తయారయ్యే నిరుద్యోగులకు ప్రశాంత వాతావరణంలో చదువుకునే అవకాశం కలుగుతుందని, మహిళలు, వయోజన పాఠకులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న జిల్లా గ్రంథాలయంపై పడుతున్న రద్దీ కూడా తగ్గుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి వెంటనే స్పందించి పాత బజార్ ప్రాంతంలో రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో టీపీ జేఏసీ బాధ్యులు షేక్ జానీ, అడ్వకేట్ వాసం ఆనంద్ కుమార్ లు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కఠిన తీర్పు

* **ముగ్గురికి జైలు శిక్ష, 12 మందికి జరిమానా.**




జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణ పరిధి లో మద్యం సేవించి వాహనాలు నడు పుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన వ్యక్తుల పై స్థానిక అడ్మిని స్ట్రేటివ్ కోర్టు కఠినంగా వ్యవహరించిం ది. రోడ్డు భద్రతకు విఘాతం కలిగించే లా మద్యం మత్తులో వాహనాలు నడి పిన వారి పై న్యాయస్థానం కఠిన చర్య లు తీసుకోవడం ప్రాధాన్యత సంతరిం చుకుంది. ఈ సందర్భంగా న్యాయమూ ర్తి ఎదుట హాజరుపరిచిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను విచారించి,నిబంధనలు ఉల్లంఘించి మద్యం మత్తులో వాహనా లు నడిపిన ముగ్గురు వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువ రించారు. అదేవిధంగా, మరో 12 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో దోషులుగా తేలిన వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొ ప్పున మొత్తం రూ.1,20,000 జరిమా నా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలను అప్ర మత్తం చేస్తూ, మద్యం సేవించి వాహ నాలు నడపడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరిం చారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తని ఖీలు కొనసాగుతాయని, ట్రాఫిక్ నిబం ధనలు ఉల్లంఘించే వారి పై చట్టపరమై న చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదా రులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరి గా పాటించాలని, మద్యం సేవించిన త ర్వాత వాహనాలు నడపకుండా బాధ్య తాయుతంగా వ్యవహరించాలని అధి కారులు సూచించారు. ఈ తీర్పు డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారికి హెచ్చరిక గా నిలుస్తుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# ప్రభుత్వం ద్వారా అందించే అన్ని రకాల పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

* **దివ్యాంగుల పునరావాస కేంద్రంలో**
* **తల్లిదండ్రులతో ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: దివ్యాంగులైన పిల్లలకు ప్రభుత్వం నుంచి అందించే ప్రతి సహకారాన్ని సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని కూసుమంచి ఎంపీడీవో టీ జస్వంత్ కుమార్ సూచించారు. కూసుమంచి మండలం దివ్యాంగుల పునాస కేంద్రంలో దివ్యాంగుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరాస కేంద్రంలో అందించే అన్ని రకాల సేవలు గురించి తెలుసుకొని వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రభుత్వం ద్వారా అందించే అన్ని రకాల పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. దివ్యాంగుల అభివృద్ధి గురించి దివ్యాంగుల తల్లిదండ్రులతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభివృద్ధిని అడిగి తెలుసుకోవడం జరిగింది. దివ్యాంగులకు అందించే పునరావాస సేవల పరికరాలును పరిశీలించడం జరిగింది. దివ్యాంగుల పునరావాస కేంద్రం కొత్త బిల్డింగ్ కొరకు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు స్థలం కొరకు జిల్లా పరిషత్ సీఈఓ కి లేఖ రాయడం జరిగిందని అక్కడి నుంచి అనుమతి రాగానే పురావస కేంద్రం నిర్మించుటకు కృషి చేస్తానని ఎంపీడీఓ తెలిపారు. హై స్కూల్ నందు కేంద్రం ఏర్పాటు చేయుట వలన సకలాంగుల పిల్లలతో కలిసి ఆటలాడుకోవడం చదువుకోవడం, సకలాంగుల పిల్లలతో పాటు మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు వీరికి కూడా అందుతాయని సూచించారు. అదేవిధంగా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో అందిస్తున్నటువంటి ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ స్పెషల్ ఎడ్యుకేషన్ వంటి తెరఫీలను అందరూ వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశమునకు మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు గోపె సుమాంజలి, చంద్రకళ, పుష్పాంజలి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, మాధవి, రాయల శ్రీనివాసరావు ఏ.పి.ఎం, డి ఆర్ డి ఏ ఖమ్మం నుండి శారద, ఏ.పి.ఎం, బి మోహన్ రావు సీసీ , (ఎన్ హెచ్ సీ ), సిబ్బంది ప్రొఫెషనల్ స్పీచ్ థెరపిస్ట్, స్పెషల్ ఎడ్యుకేటర్ లు దివ్యాంగుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# పట్టణం లోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ అంతరాయం

జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణం లోని గ్రెయిన్ మార్కెట్ సబ్ స్టేషన్ లో నిర్వ హించనున్న విద్యుత్ నిర్వహణ (మెయింటెనెన్స్) పనుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్ప డనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ప్రకటన ద్వారా తెలిపారు. అధికారుల వివరాల ప్రకారం ఉదయం 9:00 గంట ల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు వి ద్యుత్ సరఫరా నిలిపివేయబడనుంది. ఈ సమయంలో వినియోగదారులు స హకరించాలని, అవసరమైన విద్యుత్ సంబంధిత పనులను ముందుగానే పూ ర్తి చేసుకోవాలని సూచించారు. వివర్స్ కాలనీ, గ్రెయిన్ మార్కెట్, గీతా నగర్, వికాస్ నగర్, గిర్నిగడ్డ, బాణాపురం, ప్ర భుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలు మె యింటెనెన్స్ పనులు పూర్తయిన వెంట నే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబ డుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్నిగమనించి అవ సరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రైవేట్ స్కూల్ ఫీజులకు ప్రత్యేక చట్టం రూపొందించాలి

**- తగరం సుభాష్ చంద్రబోస్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి : ప్రైవేటు పాఠశాలల ఫీజులను నియంత్రించకుంటే పేదలకు విద్య అందని ద్రాక్షగా మారుతుందని బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ మండిపడ్డారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రైవేటు స్కూలు ఫీజులు అధికంగా వసూలు చేస్తూ తల్లిదండ్రులను వేధిస్తున్నారని ఆరోపించారు. ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మండిపడ్డారు. లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తూ, విద్యను వ్యాపారంగా మారుస్తున్నారని ఆరోపించారు. అడ్డగోలు వసూళ్లతో ధనార్జనే ధ్యేయంగా ప్రైవేటు విద్యా సంస్థలు దందా నిర్వహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విధంగా కొనసాగితే విద్య ప్రైవేటుపరం కావడం ఖాయమన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు కళ్లెం వేసేలా ప్రభుత్వం ప్రత్యేక జీవోను తీసుకురావాలన్నారు.

# చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐగా నందగిరి వెంకటేశం బాధ్యతల స్వీకరణ



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి : చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐగా మండలంలోని రెడ్డిబావి గ్రామానికి చెందిన నందగిరి వెంకటేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ట్రాఫిక్ సిఐ వెంకటేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామన్నారు. జాతీయ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. చౌటుప్పల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలకు వెంటనే యూనిఫామ్స్ అందించాలి

*** సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్.**



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : ప్రభుత్వ పాఠశాలలకు వెంటనే యూనిఫామ్స్ అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో పాఠశాలలు ప్రారంభమవుతున్నా సందర్భంగా శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని తెలుసుకోవడానికి జగద్గిరిగుట్ట డివిజన్ లోని జగద్గిరినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సిపిఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల్లో పాఠశాలలు పున : ప్రారంభమవుతున్నా కానీ నేటికీ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ప్రభుత్వం నుండి అందాల్సిన విద్యార్థుల యూనిఫాం అందలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోధించడానికి జీవశాస్త్ర ఉపాధ్యాయుడు లేరని , పారిశుద్ధ్య రక్షణ సమస్యలు ఉన్నాయని సందర్శనలో తెలిసిందన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫాంలు అందించి, తగిన బోధన సిబ్బంది ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఎం సహదేవరెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, సిపిఐ నాయకులు కృష్ణ, శ్రీనివాస్ చారి, యువజన నాయకులు కార్తీక్ , ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : ఎస్సీ వర్గీకరణ ప్రదాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు 40 రోజుల గోటు విలేజ్ కార్యక్రమం లో భాగంగా మండల సమావేశం గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్, గరిడేపల్లి మండల ఇంచార్జ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా వారి పర్యవేక్షణలో సమావేశం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత, వర్గీకరణ సాధించామని, సాధించిన వర్గీకరణ ఫలాలను ప్రతి ఒక్కరికి అందాలంటే చదువు చాలా ముఖ్యమైనదని కావున చదువు విషయంలో ఎవరు కూడా అశ్రద్ధ చేయకుండా ఎంఆర్పిఎస్, ఎంఎస్పి మరియు ఇతర అనుబంధ సంఘాలు ముఖ్యపాత్ర తీసుకుని చదువుని అశ్రద్ధ చేసే వారిని , చదువు మధ్యలో ఆపేసిన వారిని ప్రోత్సహించి ప్రతి ఒక్కరు స్కూలుకు పోయే విధంగా మోటివేషన్ చేయాలి అని, జాతి ప్రజలు ఆర్థికంగా ఉద్యోగ పరంగా రాజకీయపరంగా అన్ని విధాలుగా ఎదగాలని,అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కమిటీలు, దిమ్మెలు పూర్తి చేయాలని జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారను. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ, మండల ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, మండల ప్రచార కార్యదర్శి ఆలంపల్లి శేఖర్, ఎంఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి పవన్, గరిడేపల్లి గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, బచ్చలకూరి నాగార్జున,మాచర్ల కనకయ్య, పిట్ట రాజు,మచ్చ వేణు, మచ్చ ఆదాం, మచ్చ గౌతం తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ ఇవ్వాలి

**: టిడబ్ల్యూజేఎఫ్**



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం మేడ్చల్మల్కాజిగిరి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో మాయొక్క జర్నలిస్టుల పిల్లలకు 202627 సంవత్సరాలకు ఫీజుల్లో 50% రాయితీ జిల్లా విద్యాధికారి (DEO) వినతిపత్రం అందజేశారు. టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి గడ్డమీది అశోక్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దామర జగదీశ్వర్ గుప్తా, ఏ గోవిందరావు లు మాట్లాడుతూ.... మేడ్చల్ జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల పిల్లలకు ప్రతి విద్యా సంవత్సరం మాదిరిగా ప్రైవేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మన జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 80 శాతం జర్నలిస్టులు వేతనాలు లేక నెలవారీ ఆదాయం లేక తమ పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు ఫీజులు కట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పిల్లలకు 202627 విద్యా సంవత్సరాల్లో ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక రాయితీ అమలు చేయాలని సూచించారు చేస్తున్నాం. రాబోయే 202627 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా జీవో/సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు శివకుమార్, వీరేష్ ముదిరాజ్, సంజీవ్ కుమార్, శ్యాం ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో ఘనంగా 'వామ్స్-2026' అంతర్జాతీయ సదస్సు



నర్సాపూర్,ప్రజాస్ఫూర్తి : నర్సాపూర్ లోని బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో 5వ ఐఈఈఈ వామ్స్ 2026 అంతర్జాతీయ సదస్సు మూడో రోజు విజయవంతంగా జరిగింది. నర్సాపూర్ లోని బీవీ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ) లో జరుగుతున్న 5వ ఐఈఈఈ వైర్లెస్, యాంటెన్నా అండ్ మైక్రోవేవ్ సింపోజియం (వామ్స్2026) మూడవ రోజు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయి. దేశ విదేశాల నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొనడంతో సదస్సు ఉత్సాహభరితంగా సాగింది. మూడవ రోజు కార్యక్రమంలో భారత ప్రభుత్వ అంతరిక్ష మంత్రిత్వ శాఖ సాంకేతిక విభాగం డైరెక్టర్ రాజీవ్ జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరిశ్రమ-విద్యారంగ భాగస్వామ్యంపై నిర్వహించిన ప్రత్యేక ప్యానెల్ చర్చలో పాల్గొన్న ఆయన, భారత అంతరిక్ష రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువతకు ఈ రంగంలో అపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు పరస్పర సహకారంతోముందుకు సాగితే మరిన్ని ఆవిష్కరణలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీవీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే మాట్లాడుతూ, భారత అంతరిక్ష కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్న ప్రముఖ నిపుణుల్లో ఒకరైన రాజీవ్ జ్యోతి గారి అనుభవాలను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించడం గర్వకారణమన్నారు. సదస్సులో భాగంగా నిర్వహించిన "ఐఈఈఈ ఉమెన్ ఇన్ ఇంజనీరింగ్" ప్రత్యేక సదస్సు విశేష ఆకర్షణగా నిలిచింది. సీఎస్ఐఆర్-నేషనల్ ఏరోస్పేస్ లాబొరేటరీస్‌కు చెందిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. బాలమతి చౌదరి, ఇస్రో యు.ఆర్. రావు శాటిలైట్ సెంటర్‌కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డా. హిమాని సైనీ, సౌదీ అరేబియాలోని కింగ్ అబ్దుల్లా యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన డా. అపాలా బెనర్జీ పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల గళం.. మాకు న్యాయం జరిగేదెప్పుడు? అదేవిధంగా "ఇండియా సెమీకండక్టర్ మిషన్: పవరింగ్ ది ఫ్యూచర్" అంశంపై ప్రత్యేక వర్క్‌షాప్, ఐఈఈఈ యంగ్ ప్రొఫెషనల్స్ సెషన్, స్టార్టప్ సెషన్, ఇండస్ట్రీ సెషన్, మెంటరింగ్ కార్యక్రమాలు, ప్రొఫెషనల్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. వామ్స్ 2026 జనరల్ చైర్ డా. బి.ఆర్. సంజీవ రెడ్డి మాట్లాడుతూ, వైర్లెస్ కమ్యూనికేషన్స్, యాంటెన్నాలు, మైక్రోవేవ్స్, అంతరిక్ష సాంకేతికతల రంగాల్లో అకాడెమియా, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, యువ ఆవిష్కర్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే అంతర్జాతీయ వేదికగా వామ్స్ నిలుస్తోందన్నారు ఈ కార్యక్రమంలో రాజీవ్ జ్యోతి, డా. సుధాకర్ కె. రావు, డా. సి.జె. రెడ్డి (వర్చువల్), ప్రొఫెసర్ ఫ్రాన్సెస్కో పి. ఆండ్రియుల్లీ, ప్రొఫెసర్ క్రిస్టోఫ్ ఫ్యూమోక్స్, డా. ధవల్ పుజారా, శ్రీ ఫిల్ వెనిజియా తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే 18 దేశాలకు చెందిన ప్రతినిధులు, ఐఐటీలు, ఎన్ఐటీలు, ప్రముఖ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, జాతీయ ప్రయోగశాలల శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.వి. విష్ణు రాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, సెక్రటరీ ఆదిత్య విస్సం అందించిన సహకారం, మార్గదర్శకత్వంతో వామ్స్2026 అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు..

# నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రారంభం



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లో నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి నూతన కార్యాలయాన్ని శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయ ప్రధాన మహా ప్రబంధకులు బి. ఉదయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖల అధి కారులు, బ్యాంకింగ్ రంగ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం సత్య నారాయణ మూర్తి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నూర్ ఉద్దీన్, తెలంగాణ గ్రామీ ణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ ఉద య్ ముక్తాపురం, వరంగల్ జిల్లా సహ కార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యనిర్వా హణ అధికారి వజీర్ సుల్తాన్ తదితరు లు పాల్గొన్నారు. అలాగే మారి సంస్థ డైరెక్టర్ జయరామారావు, వెంకట్, సిరి శ్రీనివాస్, కొమురయ్య, స్పందన సంస్థ సోమయ్య, శాంతి సంస్థ సుధాకర్ తది తర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హా జరయ్యారు. ఈ సందర్భంగా నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారిగా పశుల విజ య్ కుమార్ జిల్లాకు నియమితులైన ట్లు వెల్లడించారు. జిల్లాలో అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, గ్రామీణాభివృద్ధి కా ర్యక్రమాల పర్యవేక్షణ, బ్యాంకింగ్ సేవ ల విస్తరణలో ఆయన కీలక బాధ్యతలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో మాట్లాడిన బి.ఉదయ్ భాస్కర్, జిల్లా కేంద్రం లో నూతన కార్యాలయం ఏర్పాటు ద్వారా నాబార్డ్ సేవలు ప్రజల కు మరింత చేరువ అవుతాయని పేర్కొ న్నారు. గ్రామీణాభివృద్ధికి ఊతమివ్వ డం, రైతులకు అవసరమైన ఆర్థిక సహ కారం అందించడం, స్వచ్ఛంద సంస్థలు , బ్యాంకింగ్ రంగంతో సమన్వ యం పెంపొందించడం నాబార్డ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, జీవనోపాధి అవకా శాల పెంపు, వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రోత్సాహంలో నాబార్డ్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన వివరించా రు. భవిష్యత్తులో కూడా ప్రజలు, రైతు లు, స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకింగ్ వ్య వస్థకు నాబార్డ్ సహకారం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

# డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్వహించాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 7వ వార్డులో నిర్వహించిన "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి వారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని అన్నారు. ఇళ్లలోని నీటి ట్యాంకులు, పాత డబ్బాలు, పాత్రలు వంటి వాటిలో నిల్వ ఉండే నీటిని పూర్తిగా తొలగించి శుభ్రపరచాలని సూచించారు. అలాగే కూలర్లను తరచుగా శుభ్రం చేయడం, కొబ్బరి చెక్కలు, పాత టైర్లు వంటి వ్యర్థాలను తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చన్నారు. అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ సిబ్బందితో వీలైనంత త్వరగా డ్రైనేజీ వ్యవస్థ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి నిర్మాణం చేపట్టిన వ్యక్తి పై కేసు నమోదు

జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : గాజులరామారం గ్రామం సర్వే నెం. 79లోని ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి, అక్కడ అనధికార నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై జీడిమెట్ల పోలీసులు భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం..... నెహ్రూ నగర్ కి చెందిన ఫిరోజ్ ఖాన్ ఈనెల 11న రెవెన్యూ అధికారులు ఆ అక్రమ నిర్మాణాన్ని తొలగించడానికి/కూల్చివేయడానికి స్థలానికి వెళ్లగా, నిందితుడు అధికారుల విధులకు ఆటంకం కలిగించాడు. అంతేకాకుండా అధికారులను బెదిరించాడని, అనధికార నిర్మాణాన్ని కూల్చివేస్తే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడని ఆరోపించారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ అధికారులను వారి అధికారిక విధుల నిర్వహణలో బెదిరించి, ఆటంకం కలిగించాడని కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడికి అవార్డు



ప్రజా స్ఫూర్తి, పాలేరు:అవార్డు శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడికి ఐ ఐ టీ మద్రాస్ -ఎన్ పి టి ఈ ఎల్ స్వయం అవార్డు స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈ సి ఈ) విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకులు శ్రీ డి.హతిరామ్ ఐఐటీ మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎన్ పి టి ఈ ఎల్ స్వయం కార్యక్రమం ద్వారా ప్రతిష్ఠాత్మకమైన మోటివేటెడ్ లెర్నర్ అవార్డు 2026ను అందుకున్నారు. అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాలు, కృత్రిమ మేధస్సు (ఏ ఐ), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లోని ఆధునిక అంశాలపై నిరంతరం అధ్యయనం చేస్తూ అనేక ఎన్ పి టి ఈ ఎల్ ఆన్‌లైన్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు.ఐఐటీలు , దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల అధ్యాపకులతో పోటీపడి ఈ అవార్డు సాధించడం విశేషం.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ,నాణ్యమైన విద్య అందించాలంటే అధ్యాపకులు నిరంతరం నేర్చుకుంటూ ఉండాలి. శ్రీ హతిరామ్ సాధించిన ఈ గుర్తింపు కళాశాల అధ్యాపక బృందం ప్రతిభకు నిదర్శనం. విద్యార్థులకు సాంకేతికంగా మరింత మెరుగైన బోధన అందించడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది" అని అన్నారు. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ,"దేశంలో అత్యున్నత సాంకేతిక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ మద్రాస్ నుంచి ఈ అవార్డు అందుకోవడం కళాశాలకు ప్రత్యేక గౌరవం. అధ్యాపకులు నిరంతరం జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని"సూచించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో అధ్యాపకులు కూడా ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి అని ఎన్ పి టి ఈ ఎల్ స్వయం వంటి కార్యక్రమాలు అధ్యాపకులకు ప్రపంచస్థాయి విద్యను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ఈ అవార్డు కళాశాలలోని ఇతర అధ్యాపకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు.కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ, నిరంతర అధ్యయనం, పరిశోధన మరియు సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి కలిగిన అధ్యాపకులు మాత్రమే విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చగలరు ఈ ఘనత కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది అని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ మరియు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చార్యులు , డాక్టర్ ప్రణతి,డాక్టర్ జ్యోతి,సురేష్ పాల్గొన్నారు.

# కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు.. ఇప్పుడేమైంది?: హరీశ్‌రావు

హుజూరాబాద్: కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఏమైందని ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. రెండోసారి మూడు ఎకరాలకు, మూడోసారి రెండెకరాలకే ఇచ్చారు. మొత్తం రూ.20వేల కోట్లు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని చెబుతున్నారు. కేసీఆర్ క్రమం తప్పకుండా రైతుబంధు ఇచ్చారు. 45 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు గతంలో సిద్దిపేటలో సీఎం రేవంత్ ప్రకటించారు. 65 రోజులు పూర్తయినా ఇంకా పడలేదు. దేశవ్యాప్తంగా ప్రశంసలందుకున్న రైతు బీమా పథకం కూడా బంద్ అయింది. ఎల్ఐసీకి ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడంతో ఆ పథకం నిలిచిపోయింది. రైతు చనిపోతే ఆ కుటుంబానికి అందాల్సిన బీమా కూడా రావడం లేదు. ఎరువులకూ ఇబ్బందులు తప్పడం లేదు. వడ్లు, మక్కలు విక్రయానికి రైతులు పడిగాపులు కాశారు. సంచులు చెదలు పట్టినా వడ్లు కొనే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత కరెంటూ పోయింది. కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెబుతున్నారు. రైతులు ఆ



పార్టీకి ఓటేసే పరిస్థితి లేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ.2,500, రూ.4వేల చొప్పున పింఛను ఇవ్వడం లేదు. ప్రభుత్వ సొమ్ము రూ.100 కోట్లతో సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మించుకున్నారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ సోకులకు నిధులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుబంధు, రైతుబీమాకు ఉండవా? రైతులకు డబ్బు ఇచ్చేందుకు రేవంత్‌కు మనసు రావడం లేదు. ఆయనకు అధికారం మత్తెక్కింది. హిట్లర్ పాలనను అంతం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు" అని హరీశ్‌రావు అన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకిన తండ్రి, ఇద్దరు పిల్లలు

కామారెడ్డి: ఇద్దరు పిల్లలతో కలిసి తండ్రి.. నిజాంసాగర్ ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కామారెడ్డి జిల్లాలో జరిగింది. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్‌కు చెందిన కృష్ణ (32), కుమారుడు రక్షిత్ (8), కుమార్తె అనన్య (5)తో కలిసి నిజాంసాగర్‌లో దూకారు. బంధువులు ఇచ్చిన సమాచారంతో గాలింపు చేపట్టిన రెస్క్యూ టీమ్.. ముగ్గురి మృతదేహాలను వెలికితీసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి

కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అంశానికీ సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందని, అదే విధంగా ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిత్వానికి సంబంధించిన వివాదంపైనా సిట్ విచారణ జరపాలని వ్యంగ్యం ప్రదర్శించారు. మీనాక్షి నటరాజన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే కొందరు నాయకులు



వ్యవహరించి ఉండవచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది కూడా కాంగ్రెస్ వర్గాలేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత విభేదాలు, వర్గపోరాటాలే ఈ పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు. పార్టీ ద్రోహులు ఎవరో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఉన్న హైదరాబాద్ నగర సమస్యలను పరిష్కరించకుండా భవిష్యత్ నగరాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. తాజాగా కురిసిన వర్షాలతో నగరంలో ఏర్పడిన పరిస్థితులు ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టాయని వ్యాఖ్యానించారు. అలాగే, కేంద్రం తీసుకురానున్న డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గేలా నిర్ణయాలు తీసుకుంటే బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## టీజీ ఐసెట్–2026 ఫలితాలు విడుదల

తెలంగాణలోని ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించిన టీజీ ఐసెట్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ ఫలితాలను విడుదల చేశారు. ఫలితాలతో పాటు అభ్యర్థుల ర్యాంకు కార్డులను కూడా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మే 13, 14 తేదీల్లో ఈ కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షను నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 56,000 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష అనంతరం మే 29న ప్రాథమిక కీని విడుదల చేసిన అధికారులు, తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను icet.tgche.ac.in అనే అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసి ర్యాంకు కార్డులను డౌన్‌లోడ్





చేసుకోవచ్చు. ఈ ర్యాంకు కార్డులో సెక్షన్ల వారీగా సాధించిన మార్కులు, మొత్తం నార్మలైజ్డ్ స్కోర్, ర్యాంకు వివరాలను పొందుపరిచారు. జూలై నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ జరగనుంది.

### సుప్రీం తీర్పు ఎదురుదెబ్బ కాదు

## కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్

రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టులో చుక్కెదురైనప్పటికీ, ఇది తనకు ఎదురుదెబ్బ కాదని కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ఏం జరుగుతోందో ఈ ఘటనతో బహిర్గతమైందని ఆమె వ్యాఖ్యానించారు. రాజ్యాంగ సంస్థలపై గౌరవం ఉందని, అందుకే కోర్టు తీర్పుపై నేరుగా స్పందించనని తెలిపారు. ఈ పరిణామం తనను షాక్‌కు గురిచేయలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. ఎన్నికల కమిషన్ పనితీరుపై తమకు నమ్మకం లేదని, అయితే తమ న్యాయపరమైన వాదనలో ఎలాంటి బలహీనత లేదని ఆమె పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు వేసిన తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం కొట్టివేసింది. నామినేషన్ తిరస్కరణకు గురైన తర్వాత, ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని స్పష్టం చేసింది. దీనిపై ఎన్నికల సంఘంలో పిటిషన్



ద్వారానే పరిష్కారం వెతుక్కోవాలని సూచించింది. 2022లో తెలంగాణలో నమోదైన ఒక క్రిమినల్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో జూన్ 9న రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను తిరస్కరించారు. అయితే, రెండేళ్లకు పైగా శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల వివరాలు మాత్రమే వెల్లడించాల్సి ఉంటుందని, ఈ కేసులో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని ఆమె తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.

## మోదీ నాయకత్వంలో మన దేశం అద్భుతమైన గుర్తింపును పొందింది

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుస్థిర నాయకత్వంలో భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన గుర్తింపును సొంతం చేసుకుందని బీజేపీ ఎంపీ డీకే అరుణ కొనియాడారు. 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బలమైన వ్యూహంతో ముందుకు సాగుతోందని ఆమె స్పష్టం చేశారు. మహిళా సాధికారత, అన్నదాతల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను అరుణ




ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2030 నాటికి దేశవ్యాప్తంగా 3 కోట్ల మంది మహిళలను 'లఖ్‌పతి, క్రోర్‌పతి దీదీలు'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. అలాగే వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ, రైతులకు ఎకరాకు రూ. 24 వేల వరకు ఎరువుల సబ్సిడీని అందిస్తోందని, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు ప్రజల జీవితాల్లో ఎంతో భరోసానిచ్చాయని వివరించారు. మోదీ తీసుకున్న సాహసోపేతమైన, విప్లవాత్మక నిర్ణయాల వల్లే భారత్ నేడు ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అరుణ మీడియాతో వ్యాఖ్యానించారు. దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉగ్రవాదంపై కేంద్రం ఉక్కుపాదం మోపిందని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, జీఎస్టీ అమలుతో పాటు స్వచ్ఛ భారత్ అభియాన్, జన్ ధన్ యోజన వంటి మైలురాయి లాంటి కార్యక్రమాలు దేశ రూపురేఖలను సమూలంగా మార్చేశాయని, దేశ ప్రగతి ప్రజల సంక్షేమమే రెండు కళ్లుగా సాగుతున్న ఈ పాలన రికార్డు స్థాయి విజయాలను నమోదు చేస్తోందని ఆమె కొనియాడారు.

## తెలంగాణలో నేడు పలు జిల్లాలకు వర్ష సూచన

- **నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో గత మూడు రోజులుగా వర్షా లు**
- **నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షా లు కురిసే అవకాశం**
- **వర్షా ల రాకతో వేడి నుంచి ఉపశమనం పొందుతున్న ప్రజలు**

నైరుతి రుతుపవనాల ప్రభావంతో గత మూడు రోజులుగా తెలంగాణలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. మధ్యాహ్న



సమయాల్లో అక్కడక్కడా ఎండ తీవ్రత కనిపిస్తున్నప్పటికీ, వాతావరణంలో వస్తున్న ఆకస్మిక మార్పుల వల్ల అనేక ప్రాంతాల్లో మబ్బులు పట్టి వర్షాలు పడుతున్నాయి. వాతావరణ నిపుణుడు, వెదర్ మ్యాన్ బాలాజీ తెలిపిన వివరాల ప్రకారం, ఈరోజు కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కుమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. మరోవైపు, రుతుపవనాల రాకతో తీవ్రమైన వేసవి ఎండలు, ఉక్కపోతతో అల్లాడుతున్న తెలంగాణ ప్రజలకు పెద్ద ఉపశమనం లభించింది. పలు ప్రాంతాలలో వాతావరణం ఆహ్లాదకరంగా మారడమే కాకుండా, అప్పుడప్పుడు కురుస్తున్న జల్లులు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.

## క్రికెట్ ఆడిన మల్లారెడ్డి.. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో పాఠశాలల ప్రారంభోత్సవం

* **మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాలలను ప్రారంభించిన మల్లారెడ్డి**
* **మేడ్చల్ ప్రజలు తనను మూడు సార్లు గెలిపించారన్న మల్లారెడ్డి**
* **దీనికి కృతజ్ఞతగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పాఠశాలలు ఏర్పాటు చేస్తామని వెల్లడి**



మేడ్చల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మాజీ మంత్రి మల్లారెడ్డి సరికొత్త అడుగులు వేశారు. స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త విద్యా సంస్థలను ఆయన ప్రారంభించారు. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాల బ్రాంచ్‌లను మల్లారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సరదాగా గడిపారు. వారితో క్రికెట్ ఆడి, అక్కడి వాతావరణంలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ మల్లారెడ్డి చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జరిగిన సభలో మల్లారెడ్డి మాట్లాడుతూ... తనను వరుసగా మూడుసార్లు గెలిపించిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. వారికి కృతజ్ఞతగా వారి పిల్లలకు అతి తక్కువ ఫీజులతోనే నాణ్యమైన కార్పొరేట్ విద్యా సౌకర్యాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక సీఎంఆర్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని పాఠశాలలను ప్రారంభిస్తామని, నాణ్యమైన విద్యను అందరికీ చేరువ చేయడమే తమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్లు శ్రీదేవి, శిరీష, మున్సిపల్ ఛైర్మన్ జామూ రవి, మాజీ లైబ్రరీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, జగన్ రెడ్డి, దయానంద్ యాదవ్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆమెది మచ్చలేని జీవితం: మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై జగ్గారెడ్డి ఆగ్రహం

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురవ్వడంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది బీజేపీ పక్కా ప్రణాళికతో చేసిన రాజకీయ కుట్ర అని ఆయన ఆరోపించారు. జాతీయ మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, మధ్యప్రదేశ్ లోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను పావుగా వాడుకుని, ఉద్దేశపూర్వకంగానే ఈ నామినేషన్‌ను అడ్డుకుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీలోనే అత్యంత నిజాయతీ గల మహిళా నాయకురాలని జగ్గారెడ్డి కొనియాడారు. ఆమె రాజకీయ ప్రయాణం గురించి ఆయన ఈ కింది విషయాలను ప్రస్తావించారు. "ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదు. కోర్టుల్లో ఎటువంటి న్యాయపరమైన వివాదాలు పెండింగ్‌లో లేవు. తన సుదీర్ఘ రాజకీయ



జీవితంలో ఎప్పుడూ ధర్నాలు, రాస్తారోకోలు లేదా రాజకీయ వివాదాల్లో పాల్గొన్న దాఖలాలు లేవు. అటు వ్యక్తిగత జీవితంలోనూ, ఇటు బహిరంగ జీవితంలోనూ ఆమెది మచ్చలేని చరిత్ర. ఇంతటి క్లీన్ రికార్డ్ ఉన్న నాయకురాలి నామినేషన్‌ను తిరస్కరించడం అత్యంత దురదృష్టకరమని, ఇది అన్యాయమైన, పిరికిపంద చర్య" అని ఆయన అభివర్ణించారు. ఒక్క రాజ్యసభ సీటు కోసం బీజేపీ ఇంత దిగజారి రాజకీయాలు చేయాల్సిన అవసరం ఏముందని జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌ను అడ్డం పెట్టుకుని బీజేపీ తన కుట్రను అమలు చేసిందని ఆయన ధ్వజమెత్తారు. ఈ మొత్తం వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వ్యక్తుల ప్రమేయం ఉందని, ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి రాజ్యాంగ వ్యవస్థలను ఆయుధాలుగా వాడుకుంటున్నారని ఆరోపించారు.




# దేశీయ AI మోడల్ వచ్చేసింది.. ప్రాంప్ట్ ఇస్తే సెకన్లలో వీడియో



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో అమెరికా, చైనా, యూరప్ దేశాలు పోటీపడుతున్నాయి. ఇప్పుడు వాటి సరసన భారత్ కూడా చేరింది. వర్య పేరుతో కొత్త వీడియో జనరేషన్ ఏఐ మోడల్ విడుదలైంది. ఇది వీడియోలను అత్యంత వేగంగా, తక్కువ ఖర్చుతో, భారత యూజర్లకు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతుంది. ఇండియా ఏఐ మిషన్‌కు ఎంపికైన 12 స్టార్టప్ కంపెనీల్లో ఒకటైన అవతార్ ఏఐ సంస్థ దీన్ని శుక్రవారం దిల్లీలో లాంచ్ చేసింది. వర్య ఏఐ అనేది టెక్స్ట్ లేదా ఫొటోలను ఆధారంగా చేసుకుని వాటినీ అద్భుతమైన వీడియోలుగా మార్చగలదు. ఇతర గ్లోబల్ ఏఐ మోడల్స్ సాధారణంగా వీడియోను రూపొందించడానికి 50కి పైగా దశలను తీసుకుంటే.. వర్య ఆ ప్రక్రియను కేవలం 4 దశల్లోనే పూర్తి చేస్తుంది. ఫలితంగా ఇది అంతర్జాతీయ మోడల్స్ కంటే దాదాపు 10 రెట్లు వేగంగా, చౌకగా పనిచేస్తుందని అవతార్ ఏఐ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు స్రవంత్ అలూరు తెలిపారు. ఈ మోడల్ సాయంతో రూ.100 ఖర్చుతో 211 సెకన్ల నిడివి గల వీడియోను రూపొందించొచ్చని చెప్పారు. ఈ మోడల్ ద్వారా వీడియోను తయారు చేయడానికి సెకనుకు కేవలం 48 పైసలు మాత్రమే ఖర్చవుతుందని కంపెనీ తెలిపింది. అంతేకాదు ఈ మోడల్ భారతదేశానికి ప్రత్యేకమైన పండుగలు, దుస్తులు, ప్రదేశాలు, ఆహారాలు, ఇక్కడి వ్యక్తుల అలవాట్లను అర్థం చేసుకుని తదనుగుణంగా వీడియోలను రూపొందించగలదని కంపెనీ పేర్కొంది. విద్య, ఇకామర్స్, సామాన్య ప్రజలకు డిజిటల్ స్టోరీ టెల్లింగ్ అందించడంలో ఈ మోడల్ ఎంతో సహాయపడుతుందని కంపెనీ తెలిపింది. ఏఐ మోడళ్ల అభివృద్ధిలో భారత్ వెనుకబడి ఉందనే వారికి అవతార్ ఏఐ అభివృద్ధి చేసిన వర్య వీడియో జనరేషన్ మోడలే సమాధానమని ఎలక్ట్రానిక్స్, ఐటీ సెక్రటరీ ఎస్ కృష్ణన్ అన్నారు.

## ఆరంభం అదుర్స్..
# రాకెట్‌లా దూసుకెళ్లిన SpaceX షేర్లు




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ అమెరికా స్టాక్ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. రాకెట్ తయారీ సంస్థ షేర్లు నాస్‌డాక్‌లో రాకెట్‌లా దూసుకెళ్లాయి. ఐపీఓలో భాగంగా ఒక్కో షేరు ఇష్యూ ధర 135 డాలర్లు కాగా.. 150 డాలర్ల వద్ద లిస్టయి.. ప్రస్తుతం 164 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఆ మేర ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిసింది. మనం కొనచ్చా?: స్పేస్‌ఎక్స్ షేర్లను భారతీయ మదుపర్లు కొనుగోలు చేయొచ్చు. ఆర్‌బీఐ తెచ్చిన లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద అంతర్జాతీయ బ్రోకరేజీల ద్వారా లిస్టయిన షేర్లను కొనుగోలు చేయొచ్చు. ఎల్ఆర్ఎస్ కింద భారతీయ నివాసితులు ఒక ఆర్థిక సంవత్సరంలో విదేశాల్లో 2,50,000 డాలర్ల వరకు (సుమారు రూ.2.42 కోట్లు) పెట్టుబడులు పెట్టొచ్చు.

# ప్రపంచవ్యాప్తంగా మెటా సేవల్లో అంతరాయం

మెటా సేవల్లో ప్రపంచవ్యాప్తంగా అంతరాయం ఏర్పడింది. మెటా యాప్స్ అయిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, మెసెంజర్, థ్రెడ్స్ యూజర్లు సేవల్లో అంతరాయం ఎదుర్కొంటున్నారు. ఫీడ్ లోడ్ అవ్వకపోవడం, మెసేజులు వెళ్లకపోవడం, లాగిన్ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన యూజర్లు మెటా సేవల్లో అంతరాయం గురించి సామాజిక మాధ్యమాల్లో ఫిర్యాదు చేస్తున్నారు. దీనిపై మెటా ఇంకా అధికారికంగా స్పందించలేదు.

## ఆఫర్ల సంగతి మరిచిపోండి..
# స్మార్ట్‌ఫోన్ ధరలు మరింత పెరుగుతాయ్!





స్మార్ట్‌ఫోన్ ధరలపై మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు నథింగ్ కంపెనీ సీఈఓ కార్ల్ పై. రాబోయే రోజుల్లో స్మార్ట్‌ఫోన్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం నుంచి మెమొరీ చిప్‌లకు డిమాండ్ విపరీతంగా పెరగడమే దీనికి కారణమని ఆయన పేర్కొన్నారు. అందువల్ల రాబోయే పండుగల సీజన్‌లో స్మార్ట్‌ఫోన్ ధరలు తగ్గుతాయని ఆశ పడొద్దని వినియోగదారులకు సూచించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన పోస్టులు పెట్టారు. గతంలో కంటే మెమొరీ చిప్‌ల ధరలు ఏకంగా 300 శాతం వరకు పెరిగాయని కార్ల్ పై పేర్కొన్నారు. ఒక స్మార్ట్‌ఫోన్ తయారీలో ప్రాసెసర్, డిస్‌ప్లే కంటే మెమొరీ అత్యంత ఖరీదైన భాగంగా మారిందని తెలిపారు. కొన్ని ప్రీమియం ఫోన్లలో మొత్తం హార్డ్‌వేర్ ఖర్చులో మెమొరీ వాటానే 50 శాతానికి పైగా ఉంటోందన్నారు. రాబోయే పండగ సీజన్ లేదా సేల్స్ సమయంలో స్మార్ట్‌ఫోన్లపై గతంలో మాదిరిగా భారీ డిస్కౌంట్లు లభించకపోవచ్చని అభిప్రాయపడ్డారు. ఫోన్ కొనాలనుకునే వారు ఆలస్యం చేస్తే మరింత ఎక్కువ ధర చెల్లించాల్సి రావొచ్చని పేర్కొన్నారు.

**రెండే ఆప్షన్లు..**

మెమొరీ ఖర్చుల పెరుగుదల వల్ల మొబైల్ బ్రాండ్లు తమ లాభాలను కాపాడుకోవడానికి ఫోన్ ధరలను 30 శాతం వరకు పెంచడం లేదా ఫోన్ స్పెసిఫికేషన్లను తగ్గించడం వంటి రెండు ఆప్షన్లలో ఒకదాన్ని ఎంచుకోవాల్సి వస్తుందని కార్ల్ పై అభిప్రాయపడ్డారు. నథింగ్ కూడా దీనికి మినహాయింపు ఏమీ కాదన్నారు. తమ నథింగ్ 4ఏ అభివృద్ధి దశకు, విడుదల సమయానికి మెమొరీ ఖర్చులు రెట్టింపయ్యాయన్నారు. తమ స్మార్ట్‌ఫోన్‌ను అప్‌గ్రేడ్ చేయడమా?మరికొంతకాలం కొనుగోలును వాయిదా వేయడమా? అనేది వినియోగదారుల ముందున్న మార్గాలని పేర్కొన్నారు. కార్ల్‌పై ఇప్పుడే కాదు.. గతంలోనూ స్మార్ట్‌ఫోన్ ధరలు పెరగబోతున్నాయని సంకేతాలివ్వగా అది మార్కెట్‌లో ప్రతిఫలించింది. ఆయన తాజా వ్యాఖ్యలను బట్టి చూస్తే వచ్చే ఏడాది సైతం ఇదే ధోరణి కొనసాగే అవకాశం కనిపిస్తోంది.

## రిషభ్ పంత్‌ను..
# పూర్తిగా పక్కన పెట్టొద్దు: ఇర్ఫాన్ పఠాన్



రిషభ్ పంత్ అనగానే టెస్టుల్లో దూకుడుగా ఆడతాడు.. మిగతా ఫార్మాట్లలో ప్రభావం చూపించడనే కామెంట్లు వినిపిస్తాయి. అతడి ఆటతీరు కూడా అలానే ఉంది. కానీ, భారత మాజీ పేస్ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ మాత్రం పంత్ మళ్లీ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కీలకంగా మారతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. పంత్ విషయంలో బీసీసీఐ సెలక్టర్లు మరీ కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశాడు. అఫ్గానిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌కు పంత్ ఎంపిక కాని విషయం తెలిసిందే. శనివారం తొలి వన్డే జరగనుంది. ''వన్డేల్లో వికెట్ కీపర్‌గా ఇప్పుడు కేఎల్ రాహుల్ తొలి ఛాయిస్. అతడు ఓపెనర్‌గానూ.. ఐదు లేదా ఆరో స్థానంలోనూ బ్యాటింగ్ చేయగలడు. అతడికి బ్యాకప్‌గా సెలక్టర్లు ఇషాన్ కిషన్‌ను తీసుకొచ్చారు. టాప్ ఆర్డర్‌లో అతడు బ్యాటింగ్ చేస్తాడు. షార్ట్ బంతులను కూడా చక్కగా ఆడేస్తున్నాడు. ఇది స్మార్ట్ సెలక్షన్. మూడో ఆప్షన్‌గా సంజు శాంసన్. అతడికి ఎప్పుడు అవకాశం వచ్చినా వన్డేల్లో సత్తా చాటాడు. గత టీ20 ప్రపంచ కప్‌లోనూ సంజు కీలక ఇన్నింగ్స్‌లు ఆడటం చూశాం కదా.. ఇక రిషభ్ పంత్ విషయానికొద్దాం.. ఈ సందర్భంగా సెలక్టర్లకు నేనొక విజ్ఞప్తి చేస్తున్నా. 2027 వన్డే ప్రపంచ కప్ సెలక్షన్స్‌లో పూర్తిగా అతడిని పక్కన పెట్టొద్దు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతడి ఫామ్ గొప్పగా లేదని తెలుసు. గతంలో ఇషాన్ కిషన్ కూడా జట్టులో నుంచి బయటకు వెళ్లాడు. తర్వాత రాణించి మళ్లీ టీమ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. సారథిగా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని ఝార్ఖండ్‌కు అందించాడు. అందుకే, అతడిని పంత్ స్ఫూర్తిగా తీసుకోవాలి. వైట్ బాల్ క్రికెట్‌లోకి పునరాగమనం చేయాలి'' అని ఇర్ఫాన్ తెలిపాడు. పంత్ చివరిసారిగా 2024లో వన్డే మ్యాచ్ ఆడాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైనా.. రిజర్వ్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. గత ఐపీఎల్‌లోనూ గొప్ప ప్రదర్శన చేయలేదు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్సీని వదిలేశాడు.




## అంతర్జాతీయ క్రికెట్‌కు
# 'కేన్ మామ' వీడ్కోలు



న్యూజిలాండ్ స్టార్ ఆటగాడు కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ జరుగుతుండగానే అతడు ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. 35 ఏళ్ల కేన్ కివీస్ తరఫున 110 టెస్టులు, 175 వన్డేలు, 93 టీ20లు ఆడాడు. తన 16 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో 19వేలకుపైగా పరుగులు సాధించాడు. ఇందులో 48 సెంచరీలు, ఆరు డబుల్ సెంచరీలు ఉన్నాయి. దాదాపు ఎనిమిదేళ్లపాటు (2016 24) న్యూజిలాండ్‌కు సారథ్యం వహించాడు. రెండుసార్లు ఐసీసీ వరల్డ్ కప్ ఫైనల్స్‌కు తన జట్టును చేర్చాడు. తొలి ఐసీసీ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేతగా కివీస్ నిలవడంలో కేన్ కెప్టెన్సీదే కీలక పాత్ర. 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కేన్ విలియమ్సన్ గతేడాది టీ20లకు వీడ్కోలు పలికాడు. ఇప్పుడు మిగతా రెండు ఫార్మాట్లకూ గుడ్‌బై చెప్పేశాడు. ''ఆటకు వీడ్కోలు పలకడంపై గత కొన్ని రోజులుగా ఆలోచిస్తూనే ఉన్నా. ఇప్పుడు ఇదే సరైన సమయంగా భావిస్తున్నా. అంతర్జాతీయ క్రికెట్ పట్ల నాకు ఎప్పుడూ బలమైన తపన, ఆసక్తి ఉండేవి. న్యూజిలాండ్ తరఫున ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ నా సర్వశక్తులూ ఒడ్డా. ఆ భావనే నన్ను గర్వపడేలా చేస్తోంది. ఇలాంటి గొప్ప జట్టుకు నాయకత్వం వహించడమూ ఆనందంగా ఉంది. నా మనసులో ఎప్పుడూ టీమ్‌కు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇన్నేళ్లూ జట్టులో భాగమైనందుకు అదృష్టంగా భావిస్తున్నా'' అని కేన్ తెలిపాడు.

**సన్‌రైజర్స్‌తో అనుబంధం..**

కేవలం కివీస్ ప్లేయర్‌గానే కాదు.. తెలుగు క్రికెట్ అభిమానులకూ కేన్ విలియమ్సన్ సుపరిచితుడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గతంలో నాయకత్వం వహించాడు. అతడి సారథ్యంలో ఎస్ఆర్‌హెచ్ ఫైనల్‌కూ దూసుకెళ్లింది. 2016లో ఛాంపియన్‌గా అవతరించిన జట్టులోనూ అతడు సభ్యుడే. తెలుగు రాష్ట్రాల ఫ్యాన్స్‌కు 'కేన్ మామ'గా మారిపోయాడు. ఐపీఎల్‌లో 79 మ్యాచులు ఆడిన కేన్ 2,128 పరుగులు చేశాడు.


**వ్యక్తిత్వంలోనూ..**

న్యూజిలాండ్ ఆటగాళ్లు సౌమ్యంగానే ఉంటారు. ప్రత్యర్థులను గౌరవించడంలో, క్రీడాస్ఫూర్తిలో ముందుంటారు. ఇక కేన్ విలియమ్సన్ కూడా ప్రత్యర్థి ఆటగాళ్లతో గొడవలు పడిన సందర్భాలు దాదాపు లేవనే చెప్పొచ్చు. విరాట్ కోహ్లీ, కేన్ మంచి స్నేహితులు. వీరిద్దరికీ అండర్ 19 రోజుల నుంచే పరిచయం. ఇప్పటికీ అదే స్నేహంతో ఉండటం విశేషం.

## వయసులో వ్యత్యాసం..
# 500 మందికి పైగా యువ రెజ్లర్లపై అనర్హత



యువ రెజ్లర్లపై భారత రెజ్లింగ్ సంఘం కఠిన చర్యలు తీసుకుంది. దాదాపు 500 మందికి పైగా యువ రెజ్లర్లను టోర్నీలో పాల్గొనకుండా వేటు వేసింది. వారంతా తప్పుడు వయసు ధ్రువీకరణ పత్రాలు సమర్పించడమే అందుక్కారణం. 'ఆధార్' ఆధారిత వెరిఫికేషన్ వ్యవస్థను రెజ్లింగ్ ఫెడరేషన్ తీసుకొచ్చింది. బర్త్ సర్టిఫికెట్‌కు, ఆధార్‌లోని వయసుకు వ్యత్యాసం ఉందని గుర్తించింది. దీంతో అండర్ 17 నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నీలో పాల్గొనకుండా 500 మందికి పైగా రెజ్లర్లను అనర్హులుగా ప్రకటించింది. జూన్ 6 నుంచి 8 వరకూ ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఈ టోర్నీ జరిగింది. పురుషుల, మహిళల విభాగంలో దాదాపు 1200 మంది వరకు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. వయసు నిర్ధరణకు బర్త్ సర్టిఫికెట్లతోపాటు ఆధార్ కార్డులను జత చేయాలని రెజ్లింగ్ సంఘం స్పష్టం చేసింది. ఈ రెండింట్లో వయసు వ్యత్యాసం కనిపించడంతో వారిపై అనర్హత వేటు పడింది. ఇందులో మెన్స్ ఫ్రీస్టైల్ విభాగంలో 300 మంది, గ్రీకో రోమన్ విభాగంలో 125, మహిళల విభాగంలో 100 మందిపైనా సంఘం చర్యలు తీసుకుంది. కొంతమంది పుట్టిన ప్లేస్, తేదీలు, ఆధార్ కార్డులోని వివరాలతో మ్యాచ్ కాలేదు. మరికొందరు తాము పుట్టిన తేదీ కంటే చాలా ఏళ్ల తర్వాత బర్త్ సర్టిఫికెట్లను తీసుకోవడం గమనార్హం. ఒక రెజ్లర్ బర్త్ సర్టిఫికెట్‌లో సంవత్సరం 2007లో దిల్లీలో పుట్టినట్లు ఉంది. ఆధార్ కార్డులో మాత్రం 2004లో హరియాణాలో జన్మించినట్లు ఉండటం విమర్శలకు దారితీసింది. ఈ వ్యవహారంపై డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్‌సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏజ్ గ్రూప్ పోటీల కోసం వెరిఫికేషన్ వ్యవస్థను బలోపేతం చేసినట్లు తెలిపారు. ''వయసు విషయంలో మోసాలు జరిగినట్లు మేం గుర్తించాం. వారిపై కఠిన చర్యలు తీసుకున్నాం. అధిక వయసు వారితో పోటీల్లో పాల్గొనడం వల్ల అర్హత కలిగిన అథ్లెట్లు ఇబ్బందిపడే అవకాశం ఉంది. భవిష్యత్తులోనూ అండర్ 15, అండర్ 17, అండర్ 20 టోర్నీల సమయంలో వయసును కచ్చితంగా నిర్ధరిస్తాం. జూన్ 14, 15 తేదీల్లో జరగనున్న అండర్ 17 వరల్డ్ ఛాంపియన్‌షిప్ మహిళల ట్రయిల్స్‌లోనూ ఇవే ప్రొటోకాల్స్ పాటిస్తాం'' అని సంజయ్ స్పష్టంచేశారు.




# ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 సెమీస్‌కు పీవీ సింధు

తెలుగు తేజం, స్టార్ షట్లర్ పీవీ సింధు అద్భుత ఫామ్‌లో ఉంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో సెమీస్‌కు దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్‌లో తైపీకి చెందిన చెన్ సు యుపై 21-6, 21-9 తేడాతో పీవీ సింధు విజయం సాధించింది. ఏకపక్షంగా సాగిన పోరులో కేవలం 27 నిమిషాల్లోనే చెన్‌ను చిత్తు చేయడం గమనార్హం. ఈ తైపీ ప్లేయర్ ఏమాత్రం ప్రతిఘటన ఇవ్వలేకపోయింది. సెమీస్‌లో జపాన్‌కు చెందిన యమగుచితో సింధు తలపడనుంది. వీరిద్దరిలో సింధు 15-13 ఆధిక్యంలో ఉంది.



## నాని చిత్రంలో రుక్మిణి..?

'సప్త సాగరాలు దాటి', 'కాంతార 2' లాంటి విజయ వంతమైన చిత్రాలతో దక్షిణాదిలోనే కాక ఉత్తరాదిలోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది నటి రుక్మిణీ వసంత్. ప్రస్తుతం ఆమె చేతుల్లో యశ్ 'టాక్సిక్', ఎన్టీఆర్ 'డ్రాగన్' లాంటి భారీ చిత్రాలున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడామె తెలుగులో మరో కొత్త కబురు వినిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కథానాయకుడు నాని సొంత నిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై నిర్మించనున్న ఓ కొత్త చిత్రం కోసం ఆమెను నాయికగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీన్ని 'దండోరా' ఫేమ్ మురళీకాంత్ తెరకెక్కించనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. ప్రధాన నటుడు ఖరారు కాగానే ఈ సినిమాని అధికారికంగా ప్రకటించే అవకాశముందని సమాచారం.



## అదిరిపోయే లుక్‌లో నిధి అగర్వాల్

నటి నిధి అగర్వాల్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో నెట్టింట దుమ్మురేపుతోంది. స్టూడియోలో తీసిన ఈ ఫోటోల్లో నిధి ఎంతో కాన్ఫిడెంట్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ అభిమానుల మనసు దోచుకుంటోంది.


**లుక్ ప్రత్యేకతలివే:** ఈ ఫోటోషూట్‌లో నిధి బ్లాక్ క్రాప్ టాప్, గ్రే కలర్ మినీ స్కర్ట్, దానికి తోడు షీర్ బ్లాక్ థైహై స్టాకింగ్స్‌లో చాలా స్టైలిష్‌గా కనిపిస్తోంది. నేలపై కూర్చుని ఆమె ఇచ్చిన పోజులు ఫోటోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆమె కెమెరా వైపు చూస్తున్న తీరు, ఆ డ్రామాటిక్ లైటింగ్ ఆమె అందాన్ని, ఫిట్‌నెస్‌ను మరింత హైలైట్ చేస్తున్నాయి.

**నిధి అగర్వాల్ కెరీర్ ప్రస్థానం:** హైదరాబాద్‌కు చెందిన నిధి అగర్వాల్ (జననం: ఆగస్టు 17, 1993), 2014 మిస్ దివా యూనివర్స్ పోటీలతో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. 2017లో 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి, ఉత్తమ నటిగా జీ సినీ అవార్డును గెలుచుకుంది. ఆ తర్వాత 'సవ్యసాచి'తో తెలుగులో, 'ఈశ్వరన్'తో తమిళంలో అడుగుపెట్టింది. 'ఇస్మార్ట్ శంకర్', 'కలగ తలైవన్' వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

ప్రస్తుతం నిధి అగర్వాల్ చేతిలో భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీర మల్లు' (2025), ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' (2026) వంటి క్రేజీ సినిమాల్లో నటిస్తూ, సౌత్ ఇండియాలో తన స్టార్‌డమ్‌ను మరింత పెంచుకునే దిశగా దూసుకుపోతోంది.

## అలియా భట్‌పై ట్రోలింగ్ షాహిద్ కపూర్ స్పందన

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న తర్వాత బాలీవుడ్ నటి అలియా భట్‌పై సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలు, ట్రోలింగ్ ఇటీవల చర్చనీయాంశంగా మారాయి. ఈ విమర్శల వెనుక ప్రణాళికాబద్ధమైన పీఆర్ వ్యూహం ఉందంటూ వచ్చిన ఆరోపణలు కూడా సినీ వర్గాల్లో చర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన షాహిద్, ప్రత్యేకంగా ఎవరి పేరును ప్రస్తావించకపోయినా, సోషల్ మీడియా కథనాలు, పరిశ్రమలోని వాస్తవ పరిస్థితులపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తాను ప్రత్యక్షంగా చూసిన లేదా నిర్ధారించుకున్న విషయాలనే నమ్ముతానని, విన్న ప్రతి సమాచారాన్ని వెంటనే నిజమని భావించనని స్పష్టం చేశారు. ఏ అంశంపైనా పూర్తి అవగాహన లేకుండా నిర్ణయాలకు రావడం సరైంది కాదని పేర్కొన్నారు. ప్రజల దృష్టిలో ఉండే వ్యక్తులు తమ గురించి ఇతరులు సృష్టించే అభిప్రాయాలకు పూర్తిగా లోనుకాకూడదని షాహిద్ సూచించారు. సోషల్ మీడియా



యుగంలో ప్రచారం, ప్రతిచర్యలు చాలా వేగంగా మారుతున్నందున, నిజానిజాలు తెలుసుకోవడం మరింత ముఖ్యమైందన్నారు. ఇక సెలబ్రిటీల ఇమేజ్ నిర్మాణంపై మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రేక్షకుల ఆలోచనా విధానం ఎంతో మారిందన్నారు. కృత్రిమంగా సృష్టించిన ఇమేజ్‌ల కంటే సహజత్వం, నిజాయతీని ప్రజలు ఎక్కువగా ఆదరిస్తున్నారని తెలిపారు. గతంలో పీఆర్ వ్యవస్థలు సెలబ్రిటీల ఇమేజ్‌ను నియంత్రించేవని... ఇప్పుడు ప్రేక్షకులు స్వతంత్రంగా అభిప్రాయాలు ఏర్పరుచుకుంటున్నారని చెప్పారు. అందుకే నటీనటులకు నిజాయతీ, పారదర్శకత గతంతో పోలిస్తే మరింత అవసరమని అభిప్రాయపడ్డారు.



అద్భుతమైన అద్దాల పనితనం మరియు కళాత్మక డిజైన్లతో ఉన్న ఐవరీ లెహంగాలో శృతి హాసన్ చాలా అందంగా, ఒక వింటేజ్ గ్లామర్‌ను ప్రతిబింబిస్తూ కనిపిస్తున్నారు. లెజెండరీ నటుడు కమల్ హాసన్ కుమార్తెగా సినీరంగ ప్రవేశం చేసిన శృతి, బాలనటిగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి, నేడు దక్షిణాది చిత్ర పరిశ్రమలో అగ్రకథానాయికగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. నటిగానే కాకుండా, గాయనిగా మరియు సంగీత విద్వాంసురాలిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అనిపించుకుంటున్న ఆమె, 2026లో 'సలార్: పార్ట్ 2', 'ఆకాశంలో ఒక తార', 'పెద్ది' మరియు 'ట్రైన్' వంటి ఆసక్తికరమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

## ఆ సినిమా విడుదలపై స్టే ఇవ్వండి ఢిల్లీ హైకోర్టుకు సల్మాన్ ఖాన్








బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్‌ఖాన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కృష్ణ జింకల వేట కేసు ఆధారంగా రూపొందిన తాజా చిత్రం 'కాలా హిరన్: ది బ్యాటల్ ఆఫ్ లెగసీ'. ఈ మూవీ విడుదలపై సల్మాన్‌ఖాన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించేలా దురుద్దేశ పూర్వకంగా ఈ మూవీ రూపొందించారని ఆరోపిం చారు. ప్రస్తుతం హైకోర్టులో కమర్షియల్ సూట్ విచారణ పెండింగ్‌లో ఉందని, అది తేలేంత వరకూ దర్శకుడు భరత్ శ్రీనేత్, నిర్మాత అమిత్ జానీ, జానీ ఫైర్‌ఫాక్స్ ఫిల్మ్స్, అక్షయ్ పాండే తదితరులు ఈ సినిమాను ప్రచారం, పంపిణీ, ఎగ్జిబిషన్, స్ట్రీమింగ్ సహా విడుదల చేయకుండా నిలుపుదల చేసేలా ఇంజంక్షన్ ఆర్డర్ ఇవ్వాలని కోరారు. ఈ సినిమా ప్రచారానికి సంబంధించి తన పేరు ఉపయోగించకపోయినా.. పోస్టర్లు, ప్రచార చిత్రాలు అన్నీ తన ఆహార్యం, హావభావాలను పోలి ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. అభిమానులు, ప్రేక్షకులు సులభంగా గుర్తించేలా ఉన్నాయని సల్మాన్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

## సమంత 'మా ఇంటి బంగారం' రిలీజ్ అప్‌డేట్!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తూ, స్వయంగా నిర్మించిన చిత్రం 'మా ఇంటి బంగారం' విడుదలకు సిద్ధమైంది. తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం 'U/A' సర్టిఫికెట్‌ను పొందింది. ఈ యాక్షన్ ఫ్యామిలీ డ్రామాను 2026, జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు విశేష స్పందన లభించడంతో, చిత్ర యూనిట్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. బి.వి. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సమంత తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరులతో కలిసి సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమాలో గుల్షన్ దేవయ్య, దిగంత్ మంచాలే, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించగా, ఓం ప్రకాశ్ ఛాయాగ్రహణ బాధ్యతలు నిర్వహించారు. సుమారు రెండు గంటల నిడివి కలిగిన ఈ చిత్రంలో సమంత సాహసోపేతమైన యాక్షన్ సన్నివేశాలను స్వయంగా చేసినట్లు తెలుస్తోంది. సంప్రదాయ కుటుంబానికి చెందిన ఓ నవవధువు గతాన్ని చుట్టుముట్టిన రహస్యాలు, వాటి వల్ల ఆమె కుటుంబానికి ఎదురయ్యే ముప్పును ఆమె ఎలా దీటుగా ఎదుర్కొందనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. వాస్తవానికి ఈ చిత్రాన్ని మే 15నే విడుదల చేయాలని భావించినప్పటికీ, ఐపీఎల్ 2026 సీజన్ దృష్ట్యా జూన్ 19కి వాయిదా వేశారు. కొంత విరామం తర్వాత సమంత ప్రధాన పాత్రలో వస్తున్న చిత్రం కావడంతో సినీ అభిమానుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం తమిళంలో 'ఎంగల్ తంగం' పేరుతో ఏకకాలంలో విడుదల కానుంది. ఇక జూన్ 18 నుంచే ఓవర్సీస్ ప్రీమియర్ షోలు ప్రారంభం కానున్నాయి.



## టబు సినిమా సీక్వెల్‌తో కత్రినా కమ్‌బ్యాక్!



నాజూకు అందాలతో కుర్రకారును కిర్రెక్కించిన ముద్దుగుమ్మ కత్రినా కైఫ్ తెరపై కనిపించి ఏడాదిన్నర అవుతోంది. చివరిసారిగా ఆమె 2024 డిసెంబరులో విడుదలైన 'మేరీ క్రిస్మస్'తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. నటుడు విక్కీ కౌశల్‌ను వివాహం చేసుకున్న కత్రినా.. గతేడాది సెప్టెంబరులో తల్లిని కాబోతున్నట్లు ప్రకటించి అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పింది. మాతృత్వాన్ని ఆస్వాదించేందుకు కొన్నాళ్ల పాటు నటనకు విరామం ఇస్తున్నట్లు వెల్లడించింది. అప్పటినుంచి ఆమె కొత్త సినిమాకు సంబంధించిన కబుర్లేవీ వినిపించలేదు. అయితేనేం.. సినిమాలకు బ్రేక్ ఇచ్చినా, ఆమె క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. 'స్టార్స్ ఇండియా లవ్' పేరిట ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో 2025కిగానూ టాప్ 5లో చోటుదక్కించుకొని.. అలియా భట్, దీపికా పదుకొణె, శ్రద్ధాకపూర్, కృతిసనన్‌ల సరసన నిలిచింది. మరోవైపు, కత్రినా కమ్‌బ్యాక్ ఎప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు కిక్ ఇచ్చే వార్త ఒకటి బాలీవుడ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే.. 2001లో టబు ప్రధాన పాత్రలో నటించిన 'చాందినీ బార్' సీక్వెల్‌లో కత్రినా నటించబోతోందట. వాస్తవిక ప్రపంచంలోని వెలుగునీడలను వెండితెరపై ఆవిష్కరిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మధుర్ భండార్కర్ 'చాందినీ బార్'ను తెరకెక్కించారు. ఆ చిత్రం విమర్శకుల ప్రశంసల్ని సైతం అందుకోవడంతో పాటు గత్యంతరం లేని పరిస్థితుల్లో బార్ డ్యాన్సర్‌గా మారిన పాత్రలో టబు నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. దానికి సీక్వెల్‌ను తెరకెక్కించబోతున్నట్లు గతేడాది అధికారిక ప్రకటన వచ్చింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.